నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
9 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

## కౌలు రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానం



**జగన్ పాలనలో రైతుకు ఉరి.. ఇరిగేషన్ బలి**

**సంక్షేమం మాటున... సంక్షోభంలో రాష్ట్రం**

**చీకట్లోకి రాష్ట్ర యువత భవిష్యత్తు**

**మూడు నెలల్లో ప్రజా రాజధాని నిర్మాణం**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్ర ప్రదేశ్ జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని, ఇరిగేషన్ వ్యవస్థను బలి చేసి రైతులకు ఉరి వేశారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. వైసిపి పాలనలో విధ్వంసం... అరాచకం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అసమర్థ ముఖ్యమంత్రి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి... రాష్ట్రాన్ని కూల్చేశాడన్నారు.

**ఇరిగేషన్ బలి:** ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేసి రైతన్నలను బలి చేసి... వ్యవసాయ శాఖను మూసే శారన్నారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడని, ధాన్యం రైతు దగా పడ్డాడన్నారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు రోడ్డున పడ్డారన్నారు.

**జగన్ రికార్డ్:** రాష్ట్రాన్ని కౌలు రైతు ఆత్మహత్యలో

మిగతా 3లో

బైండోవర్ కేసుల పేరుతో పోలీసులు సంతకాలు చేయాలని వత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోందని ఏలూరి తెలిపారు. నిబంధనల ప్రకారం ఎలాంటి ప్రొసీజర్ లేకుండా బైండోవర్ చేయడానికి వీలులేదు. మండల తహసీల్దార్ సంబంధిత వ్యక్తులకు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని, పలానా ఆరోపణలు వున్నాయని సంజాయిషీ ఇచ్చుకోవాలని నోటీసులు జారీ చేస్తారు. ఆ నోటీసులకు సంబంధిత వ్యక్తి ఇచ్చిన సమాధానానికి మండల తహసీల్దార్లు సంతృప్తి చెందితే ఎలాంటి బైండోవర్ కేసులు నమోదు చేయరు. సంతృప్తి చెందని ఎడల బైండోవర్ కేసులు నమోదు చేస్తారు. అలాంటి వారిని సెల్ఫ్ బాండ్ మీద గాని లేదా అతనికి తెలిసిన వ్యక్తుల పూచీకత్తు తీసుకొని వదిలివేయడం జరుగుతుంది. కావున ఎవరు ఎలాంటి వత్తిడికి లొంగకుండా, స్టేషన్లో సంతకాలు చేయవద్దు. ఎక్కడైనా పోలీసులు బలవంతంగా వత్తిడి తీసుకొచ్చినచో సంబంధిత మండల అధ్యక్షులు లేదా ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.



## రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన జగన్‌రెడ్డి

**రైతులను నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వం**

**రాబోయేది టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వమే**

**జిల్లా తెదేపా అధ్యక్షులు నూకసాని బాలాజీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల ధ్వంసం అయిందని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు వెనక్కి నెట్టేసారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకసాని మాట్లాడారు. ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్మడా లేదని నూకసాని అన్నారు. ప్రజావేదిక

మిగతా 3లో



# అసెంబ్లీకి 160 గిత్తలు

జనసేన నాయకులు గరకిపాటి వెంకట్ దర్శిలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన రోజురోజుకు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మూడో రోజు జరిగిన పోటీలను ముఖ్యఅతిథులుగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పల్నాడు తెదేపా ఇన్‌ఛార్జి జి.వి.ఆంజనేయులు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్‌ను అభినందించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. చివరిరోజు రూ.2 కోట్ల విలువైన ఎడ్ల జత పోటీలో పాల్గొననుండటంతో మరింత ఆసక్తి నెలకొంది









6,7 లో...

- 70 శాతం పూర్తయిన పోలవరాన్ని ఆటకెక్కించిన సైకో
- ప్రాజెక్ట్‌లను నిర్వర్యం చేసిన సీఎం జగన్‌రెడ్డి
- రాష్ట్రానికి పట్టిన పీడ త్వరలోనే పోతుంది: ఎమెల్యే గొట్టిపాటి
- జగన్ నరరూప రాక్షసుడు: జి.వి.ఆంజనేయులు
- జనసేన, తెదేపా కలయికతో రాష్ట్రానికి మంచి రోజులు
- భారీ స్థాయిలో ఎడ్ల పందేల నిర్వహణ అభినందనీయం
- జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనకు తరలివస్తున్న ప్రజలు
- మూడో రోజు హోరాహోరీగా కొనసాగిన ఎడ్ల బల ప్రదర్శన

# చేనేతలను ఆర్థికంగా ఆదుకుంది ముఖ్యమంత్రి జగనన్న

రేపల్లె, మేజర్‌న్యూస్: గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతున్న చేనేతల కష్టాలను పాదయాత్రలలో గుర్తించి వారికి ఆర్థిక సహాకారాని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. సోమవారం రేపల్లె మండలం పేటేరు గ్రామం ఒకటో వార్డు నందు క్లస్టర్ బిల్డింగ్ వద్ద జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద మంజూరైన మగ్గాలు, మగ్గాలు ఉప పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ గతంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యే వారిని నేడు అలాంటిదేమీ లేకుండా జగనన్న చేనేతలకు కావలసిన అన్ని వసతులను అందిస్తున్నారని ఆయన తెలిపారు అర్హత ఉన్న ప్రతి చేనేతకు సంవత్సరానికి 24 వేల రూపాయలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన తెలిపారు అంతేకాకుండా ఈ నాలుగున్నర సంవత్సరకాలంలో పేటేరు పంచాయతీలో ఉన్న చేనేత కార్మికులకు సుమారు రెండు కోట్ల





రూపాయలు లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు చేనేత షెడ్డు అసంపూర్తిగా ఉన్నందున ఎంపీ నిధుల నుంచి కొంత మంజూరు చేసి అతి తక్కువ రోజుల్లోనే చేనేతలకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు ఇంతటి చేనేత కుటుంబాలకు అండగా ఉంటున్న గత ఎన్నికలలో ఓట్లు వేయడంలో పక్షపాతం చూపారని ఈసారైనా మన మీకు ఎవరి వల్ల లబ్ధి చేకూరిందో గుర్తించి ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు . వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ చేతునేత వస్త్రాలను అందరికీ అందుబాటులో తీసుకురావడానికి ఈ కామర్స్ ద్వారా వాటి అమ్మకాలను చేపట్టడం చేనేతలకు ఎంతో లాభదాయకం అన్నారు తాము నేర్చిన వస్త్రాలను ప్రపంచవ్యాప్తంగా చూపించవచ్చని ఆయన తెలిపారు చేనేతల బాగు కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు అండగా ఉండాలని డాక్టర్ కోరారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి చేనేత కార్మికులు తమ కాలపై తమ నిలబడడానికి జగనన్న ఎంతో తోడ్పాటు అందించారని రానున్న ఎన్నికలలో జగనన్నకు ఇక్కడ పోటీ చేసే అభ్యర్థికి అండగా నిలబడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కనపర్తి రవి కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి చేనేత కార్మికునికి ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి పథకాన్ని పార్టీలకు అతీతంగా అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమ తి,హ్యాండ్లూమ్స్ బాపట్ల జిల్లా ఏడి ఉదయ్ కుమార్, ఎంపీపీ పెనుమాల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్,నియోజకవర్గ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దారం విజయ్, వైస్ ఎంపీపీ రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టేం శ్రీనివాసరావు , చెరుకుపల్లి జిల్లా పరిషత్ సభ్యులు మర్రివాడ పావని ప్రసాద్, పిచ్చయ్య శాస్త్రి, పంచాయతీ పాలక మండల సభ్యులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే నిరహార దీక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: చీకటి చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 11వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో జి. మణి వర కుమార్, షేక్ అన్వర్ బేగ్, మునిపల్లి సుబ్బయ్య, జి .శ్రీనివాసరావు , అన్నం గురునాథం లు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉమ్మడిగా ముక్తకంఠంతో ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని , ఇటువంటి చర్యలను బేషరతుగా మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చీకటి చట్టాలను రద్దు చేసే వరకు మా ఉద్యమం కొనసాగిస్తామని సీనియర్ న్యాయవాది పుప్పాల ఐజ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు, ప్రజలు పాల్గొన్నారు.

## భార్గవి హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హైస్కూల్లో సోమవారం సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ,ఉపాధ్యాయులు కలసి పొంగళ్ళు పొంగించారు. కన్నుల పండుగగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని సంక్రాంతి శోభ వచ్చే విధంగా తీర్చిదిద్దారు. పలువురు విద్యార్థులు హరిదాసు , జంగమదేవర ,సోదిమ్మ వేషాలలో పలువురు చూపర్లను అలరించారు. పండుగను పురస్కరించుకొని పలు సాంప్రదాయక క్రీడలలో విద్యార్థులకు పోటీ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ సంక్రాంతి పండుగ విశేషాలు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం భోగి మంటలు వేసి విద్యార్థులు పలు సాంప్రదాయ నృత్యాలను చేశారు. పాఠశాల ఆవరణలో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి చిన్నారులకు భోగిపండ్లను పోశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాపట్ల లక్ష్మి , ఉపాధ్యాయులు ప్రేమావతి రిజ్వాన ,సాహితీ ,బిందు, పావని ,చక్రవర్తి ,శ్రీనివాసరావు, దివ్య ,సౌజన్య,సునీత ,పిటి బుజ్జిబాబు, అబ్జర్వర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాల నేపథ్యంలో వారికి పుట్టిన పిల్లలను అనాథలుగా వదిలేస్తున్నారని వారి పట్ల ప్రతి ఒక్కరు ప్రేమను కనపరచాలని రేపల్లె చిల్డ్రన్స్ హెూమ్ న్యూ అభ్యుదయ సేవా సంఘం వ్యవస్థాపకులు బాబురావు నాయుడు అన్నారు.సోమవారం కార్తీక్ ఫౌండేషన్ అధినేత నండూరి కార్తీక్ సోదరులు సుమన్ పుట్టినరోజు వేడుకలను అనాథ పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ బాపట్ల జిల్లా, వేమూరు మండలం కోడిపర్రు గ్రామ వాస్తవ్యులు నండూరి వెంకటేశ్వరరావు ధనకుమారి చిన్న కుమారుడు సుమన్ పుట్టినరోజు పురస్కరించుకొని రేపల్లె చిల్డ్రన్స్ హెూమ్ (అనాథ ఆశ్రమం) లో ఉన్న పిల్లలకు, వృద్ధులకు కుటుంబ సభ్యులు విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజం పట్ల సేవ చేయాలని దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి అనాథ శరణాలయంలో వేడుకలను జరుపుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు అందరం కొంత సహాయం చేస్తే ఆశ్రమంలో ఉన్న పిల్లలు కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అందుకు అందరి సహాయ సహకారాలు అవసరం అన్నారు. సుమన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్న సుమన్ కు, వాళ్ళ సతీమణి మార్తమ్మకు, కుటుంబ ధన్యవాదములు తెలిపారు.

## అమెరికా ఉత్తరాలు ఐలవరం స్కూలుకు రాక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు "యూఎస్ఏ నంబర స్కో" రాష్ట్రంలో ని "ఓమహా" కు చెందిన నైహార్డ్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు పంపిన పెన్ పాల్ ఉత్తరాలు సోమవారం పాఠశాలకు చేరుకున్నాయని పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాచర్ల మోహన్ రావు తెలిపారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఐలవరం పాఠశాల కు మరియు నైహాడ్ ఎలిమెంటరీ స్కూలుకు గత కొన్ని సంవత్సరాలుగా పెన్పాల్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోవడం అందరికీ తెలిసిన విషయమే.దీనిలో భాగంగా నైహాడ్ విద్యార్థులు రాసిన ఉత్తరాలను భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికా రులు పులి లాజరు మరొక విద్యాశాఖ అధికారి దేవరాజులు ఉత్తరాలను ఐలవరం విద్యార్థులకు అందజేశారు.ఈ కార్య క్రమంలో నైహాడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తు న్న థామస్ విజి నిండ్ జూమ్ ద్వారా చూసి విద్యాశాఖ అధి. కారులతో సంభాషించారు. థామస్,ఐలవరం పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి హరికృష్ణ ఈ ప్రాజెక్టును గత కొంత కాలంగా కొనసాగిస్తు న్నారు. విద్యాశాఖ అధికారులు మాట్లా డుతూ పాఠశాలకు మరియు మండలానికి మరియు రాష్ట్రా నికి తన వినూత్న కార్యక్రమాల ద్వారా ఎంతో మంది మన్న నలను పొందుతున్న పి హరికృష్ణ ను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు నిర్వహించగా పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సాంకేతిక అభివృద్ధికి దాతల సహకారం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పాఠశాలలో ప్రభుత్వంతో పాటు దాతలు సహకారంతో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయటంలో ఎంపీపీ స్కూల్ చింతాయపాలెం చక్కని సాదృశ్యం అని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎన్ .విజయశ్రీ అన్నారు.సోమవారం స్థానిక దోప్పలపూడి శ్రీవల్లి ప్రోత్సాహంతో బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ, ఇండియావారి సంయుక్త సహకారంతో సుమారు 70000 విలువచేసే ఒక స్మార్ట్ టీవీ. ప్రింటర్ మొదలగునవి పాఠ శాలకు అందించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆ పాఠ శాల ప్రధానో పాధ్యాయులు వహించారు. ఈపాఠ శాల పూర్వ విద్యార్థి ఆ పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు ఇ. పోలీసురావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజశ్రీ మాట్లాడుతూ సాంకే తిక విప్లవం నడు స్తున్న ఈ రోజుల్లో పాఠశాలకు దాతలు ఇచ్చినవి ఎంతో ఉపయోగకరమన్నా రు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కి సహకరించు తున్న స్థానిక పెద్దలైనా దోప్పలపూడి అప్పారావు, శ్రీవల్లి దంప తులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వై నాగ మురళి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## జగనన్న విద్యా జ్యోతి పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు టీఎం రావు హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న బాలబాలి కలకు ప్రభుత్వం సరఫరా చేసిన జగనన్న విద్యా జ్యోతి పంపిణీ కార్యక్రమం జరిగిం ది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, సర్పంచ్ దారాకిరణమయి చన్నయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు ప్రసంగిస్తూ జగనన్న విద్యా జ్యోతి పుస్తకాన్ని చదివి మంచి మార్కులు సాధించాలని స్కూలుకు మంచి పేరు తేవాలని సూచించారు. తిరువీధుల ఉదయ భాస్కరి,సర్పంచ్ ధారా రవికిరణ్ మయిచన్నయ్య, కరస్పా ండెంట్స్ పులికొండ మల్లికార్జున రావు. హెచ్ ఎమ్ చందులూరి రామకోటేశ్వరా వుల చేతుల మీదుగా పుస్తకాల పంపిణీ జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.తెలుగు మీడియం విద్యార్థులకు 27 పుస్తకాలను అలాగే ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు 34పుస్తకాలనుఅందజేయడం జరిగినది.

**నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..**



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట హరే రామ్, విద్యా కమిటీ చైర్మన్ సుబ్బా రావు, ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనా రాయణ, ఉపాధ్యాయులు అనురాధ, రాజ్యలక్ష్మి, నెహ్రూ, సుదర్శన్, రమేష్, లక్ష్మణరావు, రాఘవయ్య గ్రామస్తులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలకు సత్వర పరిష్కారం చూపండి

### – నిర్ణీత గడువులో బాధితులకు న్యాయం జరగాలి

### – 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్'లో దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి కచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్‌దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌ని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యా దులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 230 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకుగల కారణాలను అర్జీదారులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటి పై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

**కొన్ని అర్జీలు పరిశీలిస్తే.....**

జరుగుమల్లి మండలం పాలేటిపాడు గ్రామం నుంచి జి.వెంకాయమ్మ ఫోన్ చేశారు. సర్వే నెం.106 లో ఉన్న తమ భూమిని సర్వే చేశారని, ఉండాల్సిన విస్తీర్ణం కంటే 14 సెంట్లు తక్కువగా ఆన్లైన్లో నమోదు చేశారని, మిగతా భూమిని కూడా ఆన్లైన్లో ఎక్కించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని జరుగుమల్లి మండల తహశీల్దార్ ను ఆదేశించారు. కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం. సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. తమ భూమికి సంబంధించిన 1(బి) రావడం లేదని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు టి.రవికుమార్ (హాకీ రవి) తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు విజయరాజ్, విష్ణు, కైలాష్ కుమార్, గౌతమ్ శంకర్, చరణ్ కుమార్, వీరు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు డివిఎల్. నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గొడుగు కాలేశా, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారుల్ని పీఈటి రవికుమార్‌ని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కే.వనజ అభినందించారు.

## గోనుగుంట్లను సన్మానించిన విభిన్న ప్రతిభ వంతుల



ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, విభిన్న ప్రతిభ వంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభ వంతులు ఘనంగా సన్మానించారు.దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కోటేశ్వరరావు ను సందు వెంకట రామయ్య, పూసల ఓబయ్య,టిడిపి నియోజకవర్గం అధ్యక్షులు ఇత్తడి సమియేలు ఘనంగా సన్మానించారు. ర్యాలీగా ఎడ్ల బల ప్రదర్శన వరకు తీసుకు వచ్చి గరికపాటి పుల్లయ్య, కోటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు.

## అక్రమ రేషన్ బియ్యం లారీ సీజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని విజిలెన్స్ అధికారులు, పౌరు సరఫరాల అధికారులు పట్టుకున్నారు. అడిషనల్ ఎస్పీ భవాని హర్ష ఆదేశాలతో రాబడిన సమాచారంలో టంగుటూరు లారీలో అక్రమ రేషన్ తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో లారీని పట్టుకొని రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరంభాకం నుండి చత్తీష్‌గఢ్ రాష్ట్రానికి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైయ్యింది. కేసు నమోదు చేసి లారీని సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఈడిటి కృష్ణ మోహన్, సిఐ రాఘవరావు, ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానం

**మొదటి పేజీ తరువాయి** రెండో స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో.. రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చి జగన్మోహన్ రెడ్డి రికార్డు నెలకొల్పాడని ఎమ్మెల్యే ఏలూరి ఎద్దేవా చేశారు. ధాన్యం కొనేవారు లేరు.... డ్రిప్ సబ్సిడీలు రాక... మద్దతు ధరకు మాటే లేక అన్నదాతకు భరోసా లేకుండా చేశారన్నారు. రైతు ద్రోహి జగన్‌ను రైతు లోకం క్షమించదన్నారు.

**ఇరిగేషన్:** తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కాదిగా సరిపోయిందన్నట్లు జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్‌ను నాశనం చేశాడన్నారు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా? అని ప్రశ్నించారు. పట్టిసీమ కడితే చంద్రబాబు మీద కోపంతో దాన్ని పాడు పెట్టాడన్నారు. బుద్దున్నోడు ఇలా చేస్తాడా?రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడని మండిపడ్డారు. జగన్ చేసిన నిర్వాకం వల్ల ఎంత నష్టం జరిగిందో ప్రజలందరూ ఆలోచించాలన్నారు. ప్రాజెక్టులు కాదు కదా... కనీసం కాలువల్లో పూడిక తీయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టడం సిగ్గు సిగ్గు అని ఈ ప్రభుత్వం పనీతీరు ఏమిటి అర్థం అవుతుందన్నారు.

**చీకట్లో యువత భవిత:** జగన్ పాలనలో ప్రధాన బాధితులుగా యువత మిగిలారన్నారు. మన బిడ్డల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు.పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు. పెట్టుబడులు లేవు,తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు వస్తే... జగన్ మాఫియా తెచ్చాడన్నారు. చంద్రబాబు పెట్టుబడులు తెస్తే... జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను తరిమేశాడని పేర్కొన్నారు.

చంద్రబాబు ఉద్యోగాలు తెస్తే.. జగన్ గంజాయి తెచ్చాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు ఇస్తే.. జగన్ వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలు ఇచ్చాడన్నారు.

**సంక్షేమం మాటున సంక్షోభం:** పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్ అన్నారు.అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్.ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 100 కుపైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడన్నారు.అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని పేర్కొన్నారు.

**ఎవరికో పుట్టిన బిడ్డకు:** జగన్ తీరు ఏంటంటే ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిడ్కో ఇళ్లు కడితే అతను రంగులు వేసుకుంటాడని, ప్రాజెక్టులు కడితే అతని పేరు రాసుకుంటాడన్నారు. మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదేమన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టా పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరపు చుట్టమా.. నాన్న తరపు చుట్టమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విశ్వసనీయత నాతో పుట్టిందని చెప్పుకొచ్చాడు, మడమ తిప్పడం తెలీదన్నాడు. ఆ విశ్వసనీయత ఏమిటంటే మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానన్నాడు, కేసుల కోసం రాజీపడి మొదటి ఢిల్లీ మీటింగ్‌లోనే మెడలు టపీమని దించాడని ఇదీ జగన్ విశ్వసనీయత అన్నారు. మద్యపాన నిషేధం అని మహిళలను నమ్మించి ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి బూమ్ బూమ్ అమ్ముతున్నాడన్నారు.

**విజన్:** మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని నేడు తెలంగాణ టాప్ స్టేట్‌గా ఉండడానికి చంద్రబాబునాయుడు విజన్ కారణమన్నారు. చంద్రబాబు తరువాత వచ్చిన సిఎంలు అన్నీ కూల్చివేసి ఉంటే... ఈ సైకోలా ఆలోచించి ఉంటే హైదరాబాద్ నగరం ఉండేదా? అని ప్రశ్నించారు.మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్ అద్భుత రాజధాని అమరావతిని కట్టి తీరుతామన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, ర్యాలీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 19వ తేదీ విజయవాడలోని స్వరాజ్ మైదానం స్మృతి వనంలో 400 కోట్ల వ్యయంతో125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించ బోతున్న సందర్భంగా ప్రజల్లో చైతన్యం కలిగించడం కోసం డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియ జేయడంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్ర మాలు జరుగుతున్నాయని మండల విద్యాశా ఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల తోపాటు ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు అంబేద్కర్ నినాదంతో ఉలవపాడులో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సయ్యద్.జిలాని భాష,అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ఎంపీడీఓ విజయ, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల.సింగారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు నన్నం.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపట్నం తహశీల్దార్, ఎస్ఐలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దివ్యాంగులు

ఒంగోలు, కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల స్థాయి అధికారులు సక్రమంగా స్పందించడం లేదని మండల తహసిల్దార్ బివి రమణారావు కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు లపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఒంగోలు స్పందన కార్యాలయంలో కలెక్టర్ దినేష్ కుమార్‌ను మండల సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి సమర్పించడం జరిగింది. కొత్తపట్నం మండలంలోని 280 మంది వికలాంగులు కలిసి ఫిర్యాదు చేయటం జరిగింది. ఫాదర్ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 465 బై ఏ నందు వారికి ఇచ్చిన ఇంటినివేశస్థలాల్లో ఇసుక మాఫియా వారు అక్రమ మైనింగ్ చేస్తూ వికలాంగుల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారన్నారు. దీనిపై పలుమార్లు కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు, తాసిల్దార్ బివి రమణారావుని కలసి ఫిర్యాదు చేసినా న్యాయం జరగకపోగా మైనింగ్ మాఫియా ఆగడాలు ఎక్కువ అవటంతో నివేశస్థల రక్షణ, ప్రాణ రక్షణ కోసం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చెయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పిన్ని శివయ్య, పురిణి కుమారి, పి. వెంకటేశ్వరమ్మ, శివారెడ్డి, నాంచార్లు, జె. రాఘవరావు తదితరులు, వికలాంగులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ మండల సిబ్బందికి 42వేలు ఆర్థిక సహాయం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బంది, సిఆర్‌పిలకు 42వేల రూపాయలు యుటిఎఫ్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, రమణమూర్తి లు తెలిపారు. సోమవారం ఎంఆర్సి కార్యాలయంలో సమగ్ర శిక్ష సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె కు సంగీభావం తెలియజేస్తూ వారికి 42000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్.వి కొండారెడ్డి మండల గౌరవ అధ్యక్షులు కొప్పోలు హనుమంతరావు, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి టీవీ రమణమూర్తి, ఎంఈఓ 1 తులసి కుమారి, ఎంఈఓ 2 పద్మావతి చేతుల మీదుగా విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని కూల్చేశాడని నూకసాని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం రైతుకు ఉరి వేసిందని, ఇరిగేషన్‌ను బలి చేసిందని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడని నూకసాని వివరించారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అన్నదాత ఆక్రందన ఇదని నూకసాని గద్గద స్వరంతో మాట్లాడారు. జగన్ రికార్డులు ఏంటో తెలుసా రాష్ట్రాన్ని కౌలు రౌతు ఆత్మహత్యలో రెండో స్థానంలో రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో, రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడని, ఈ రైతు ద్రోహి జగన్‌ను రైతు లోకం క్షమించాలా? అని నూకసాని ప్రశ్నించారు.పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్ అని నూకసాని విమర్శించారు. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ కట్, రైతు సబ్బిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్ ఇలా ఒకటేమిటి ప్రజల సంక్షేమాన్ని రద్దు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని నూకసాని విమర్శించారు. మనం టిడ్కొ ఇళ్లు కడితే అతను రంగులు వేసుకుంటాడు. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 ఇస్తాం, 20లక్షల ఉద్యోగులు కల్పిస్తాము, తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ విజన్ ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని నూకసాని స్పష్టం చేశారు. ప్రజలు ముక్త కంఠంతో ఏపి హేట్స్ జగన్ అని అంటున్నారని నూకసాని అన్నారు. తన ఇంటి ముందు చెత్తను అటు ఇటు వేస్తూ బదిలీల పేరుతో చెత్త పాలిటిక్స్ చేస్తున్నాడని నూకసాని విమర్శించారు. జగన్ 175 మందిని మార్చినా వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరని, రాబోయేది టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వమని డాక్టర్ నూకసాని బాలాజీ స్పష్టం చేశారు. ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పసుమర్తి హగ్గయ్యరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి దాయనేని ధర్మ, జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపాలెం ఎంపీపీ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో నున్న పూర్ణ (ప్రథమ), నున్న చందన (ద్వితీయ), మొగలి పువ్వు యామిని (తృతీయ) బహుమతులు గెలుపొందారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమ తులందజేశారు. సంక్రాంతి ఆచార వ్యవహారాల్లో భాగంగా విద్యార్థులు గంగిరెద్దులు, హరిదాసులు, రైతుల వేషధారణలో పలువురిని అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగి పళ్ళు పోశారు. పోటీల న్యాయ నిర్ణేతలుగా యుటిఎఫ్ మండల శాఖ మహిళా కార్యదర్శి ఎం. తులసి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి. కృష్ణయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చందు తార, గ్రామస్తులు ఆమని, కనక, లక్ష్మి, నాగరాజ, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:అయోధ్య శ్రీరాముని మందిరం ఈనెల 22న ప్రారంభోత్సవ సందర్భంగా ఊరూరా శ్రీరాముని అక్షింతలు ఊరేగింపులో భాగంగా, సోమవారం మండలంలోని పల్లెకోన గ్రామంలో ని గౌడ పాలెం రామమందిరం ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుండి వచ్చిన అక్షతలు ఇంటింటికి గ్రామంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు,మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో స్వామి వారి ప్రాణ ప్రతిష్ట రోజు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దేవతలను ప్రసన్నం చేసుకునేందుకు ఇంటి ముందు ప్రతి ఒక్కరూ దీపాలు వెలిగించాలన్నారు. ఇంటిని విద్యుత్ దీపాలతో అలంకరించుకోవచ్చని వారు తెలిపారు.దేశవ్యాప్తంగా కోట్లాది ఇళ్లల్లో దీపోత్సవ పండుగ జరగనున్నదని వారు పేర్కొన్నారు.

## 200 మందికి రాజన్న ప్రసాదం




కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార ధాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ అభిమాని రామరాజు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 21 వ వారంకు చేరుకొంది.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పేదలు ,బాటసారులు ,వృద్ధులు 200 మందికి వెజిటబుల్ బిర్యానీ, కలియా ,మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మనోహర్ ,పిట్ల మల్లారెడ్డి, యాసిన్ ,వీరారెడ్డి పాల్గొన్నారు.

# బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రూపొందించిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ఇంటింటికి తెలియపరచి ఆ కుటుంబ సభ్యులకు వివరించే విధంగా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వ రరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగంట్ల సాయిబాబా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో కూడిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల ను,ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు.మూడు నెలలలో ప్రజాస్వామ్యంతో కూడిన ప్రభుత్వం ఏర్పాటవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతున్నదని,ప్రజలు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల న్నారు. భట్టిప్రోలు గ్రామ సమీపంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ 60 లక్షలు అవినీతి జరిగిందని జిల్లా ఉన్నతా ధికారులకు తెలియపర చా మని, విచారణకు వచ్చిన అధికారి తూ..తూ మంత్రంగా జరిపి వెళ్లార న్నారు.ఈ విషయంపై మరల జిల్లా ఉన్నతాధి కారులను కలసి మెమోరాం డం ఇవ్వ నున్నట్లు తెలిపారు.గత రెం డు సంవ త్సరాల క్రితం ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి చుండూరు వచ్చిన సందర్భంగా వేమూరు నియోజకవర్గాని కి పలు పథకాలను ప్రకటించా రన్నారు. అందు లో ఓలేరు-పల్లెపాలెం సమీపం లో కృష్ణా-గుంటూరు కరకట్టను కలుపు తూ బ్రిడ్జి ఏర్పాటుకు హామీ ఇస్తూ వేమూరు ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రి నాగార్జునకు తెలిపారన్నారు. ఆబ్రిడ్జి ఏర్పాటు చేస్తే లంక గ్రామాలకు ఉప్పు నీటి ఇబ్బంది ఉండదని అప్పుడు మం త్రి తెలియపరచడం కూడా జరిగిం దన్నారు.త్వరలో టెండర్లు పిలుస్తారని పలు సందర్భాలలో ప్రకటిం చడం కూడా జరిగిందని సాయిబాబా పేర్కొ న్నారు.ప్రస్తుతం మంత్రి నాగార్జున వేమూరు నుంచి సంతనూతలపాడుకు బదిలీ అయ్యారని,మరి ఈ బ్రిడ్జి కూడా ఎటు బదిలీ అయిందో తెలియపరచాలని ఆయన అన్నారు.మాట తప్పం, మడం తిప్పం అని చెప్పే జగన్మోహన్ రెడ్డి బ్రిడ్జి ఏర్పాటుకు మాట ఇచ్చి,రెండు సంవత్సరా లైనా శంకుస్థాపనకు నోచు కోక పోవటం విడ్డూరంగా ఉందన్నారు .ఇంకా మూడు నెలలు సమయం ఉంది ఇప్పటికైనా టెండర్లు పిలిచి,కృష్ణా బ్రిడ్జిపూర్తి చేసే విధంగా మంత్రి నాగా ర్జున కృషి చేస్తారని సాయిబాబా ఆశాభావం వ్యక్తం చేశారు. భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 6 పోరుబాట కార్యక్రమాలను చేపట్టామ ని,ప్రభుత్వ స్పందన కనిపించడం లేదని సాయిబాబా విమర్శి ంచారు. గ్రామాలను అభివృద్ధి పరచా లని ఉద్దే శం ఉంటే, మీరు విస్మరించిన పనులను మేము గుర్తు చేస్తున్నా, అధికారులు గానీ, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గాని ఎందుకు పట్టించు కోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మీరు చేయని పక్షంలో రానున్న మూడు నెలల తర్వాత తెలుగు దేశం ప్రభుత్వం ఆపనులను చేసి చూపిస్తామని సాయి బాబా తెలిపారు. అధికార పార్టీ నాయ కులు చేసిన పను లపై మేము చర్చకు సిద్ధమన్నారు. ఎప్పుడైనా సరే,రథం దగ్గరకు చర్చకు వస్తే తెలుగుదేశం పార్టీ తరపున మేమూ వస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో యర్రం శెట్టి కరుణ శ్రీనివాస రావు,యడ్ల జయ శీలరావు, కనపర్తి సుందరరావు, జంగం శ్యాంసన్, షేక్ బుజ్జి, కంభం సుధీర్, సయ్యద్ కలాం, పూరేటి మాణిక్యరావు, గొట్టుముక్కల లెనిన్, డొక్కుశ్రీని వాస రావులు,ఇం తియాజ్, ఆదిన బసవ పున్నయ్య,అధిక సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయ దేవత రూపంలో కళ్ళకు గంతలతో నిరసన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గౌరవ వేతనం పెంచాలని అంగన్వాడిలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం ఏస్మా చట్టాన్ని ప్రయోగించి ఉద్యమాన్ని అణిచి పెట్టాలనుకోవటం దుర్మార్గ చర్యలో భాగంగా మండల కేంద్రమైన నిజాంపట్నం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసనలో భాగంగా 28వ రోజు శిబిరం వద్ద న్యాయదేవత రూపంలో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల నాయకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ ఉద్యమాన్ని ఎస్మా చట్టంతో ఆపలేరని 28 రోజుల నుంచి నిరవధికంగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే రెండు సార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పటికీ పురోగతి లేని పరిస్థితి కనబడుతుందన్నారు.ఉద్యమాన్ని నీరు కార్చటానికి సమ్మెను విరమింప చేయటానికి రకరకాల ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందన్నారు.అయినప్పటికీ అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తున్నామని ఆమె తెలిపారు.ప్రభుత్వం వెంటనే ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే అంగన్వాడీలకు రాష్ట్రంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, అనేకమంది మద్దతు కలుపుకొని పోరాటం ఉదృతంగా నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర టీ షర్టు, టోపీలు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి టీ షర్టు టోపీ ఉచితంగా అందించబడుతుందని ఎంపీపీ దావూరి లలిత కుమారి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు పంపిణీ చేయబోయే టీషర్ట్,టోపీల ను ఎంపీపీ మరియు జడ్పిటిసి లు పంచాయతీ కార్యదర్శులకు అందించారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయిలో జరిగే క్రీడల్లో భట్టిప్రోలు మండలం నుంచి గెలిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి గెలుపొంది మండ లానికి మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె అన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఆలోచన చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. జడ్పిటిసి టి ఉదయభాస్కరి మాట్లాడుతూ ఈ క్రీడలు ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, పండుగ వాతావరణం లా క్రీడలు నిర్వహించాల న్నారు. ఎం పీడీవో జి.చంద్రశేఖరరావు మాట్లాడుతూ జనవరి 10 నుంచి పండుగ తేదీలు మినహా మిగతా రోజులలో షెడ్యూ లు ప్రకారం క్రీడలు నిర్వహిస్తామని,పంచాయతీ కార్యద ర్శులు అందరు వాలంటీర్ల ద్వారా క్రీడాకారులకు ఆటల తేదీ, సమయం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ డి. వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శులు, నాయకులు డి. నాగమల్లేశ్వరరావు,టి. బాలాజీ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని గిరిజన సంఘాల మహా కూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏకసిరి నరసింహారావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ లోని లంక కాల్వ కట్టపై ఉంటున్న అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో డి పి ఓ ,ఎంపీడీఓ దాసరి రాంబాబును సోమవారం కలసి కోరారు.వెంటనే స్పందించిన రాంబాబు దరఖాస్తులు తీసుకెళ్లి పంచాయతీ కార్యాలయంలో ఇవ్వమని చెప్పారు. 5 గురు దరఖాస్తు చేసుకోగా వారిలో ముగ్గురు పెన్షన్ అర్హులని కార్యదర్శి శ్రీనివాసరావు దరఖాస్తు తీసు కున్నట్లు ,స్పందించిన రాంబాబు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నరసింహారావు తెలిపారు.

**ఎట్రావారిపాలెం గ్రామంలో....**



పెన్షన్లు పెంపుదల వికలాంగులు ,వితంతువులు ,వృద్ధులకు ఆర్థికంగా ఆసరాగా ఉంటు ందని ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారి పాలెం గ్రామంలో నూతనంగా మంజూ రైన పెన్షన్లును సోమ వారం సచివాల యం వద్ద పంపిణీ చేశా రు.ఈ కార్యక్ర మంలో సచివాలయ కన్వీ నర్ చీరాల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ చీరాల పద్మావతి ,కార్యదర్శి డి.పద్మావతి ,మచ్చా కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకి కోలాటం దుస్తులు పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అక్కయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులకు రెడ్డి జన సేవా సంఘం చీరాల వారి ఆధ్వర్యంలో సంఘ గౌరవ సలహాదారులు బత్తుల బ్రహ్మారెడ్డి, అద్యక్షులు భవనం బద్రిరెడ్డి, కార్యదర్శి బొందలపాటి జయ భారత రెడ్డి, కోశాధికారి వట్టెగుంట వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన పాఠశాల యందు 9, 10 తరగతులు చదువు చున్న విద్యార్థులకు కోలాటం సమరూప దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఒక్కటే కాకుండా ఎవరికి నచ్చిన కళను వారు నేర్చు కోవడం ద్వారా అద్భుతంగా రాణించ వచ్చని, కొందరు విద్యతో పాటు కొన్ని క్రీడలు, కళారంగాలలో నైపుణ్యం చూపి మంచి గుర్తిపు పొందారని తెలుపుతూ, ప్రతి పనిని కష్టంతో కాకుండా యిష్టంతో చేయాలని సూచించడం జరిగింది. క్రమశిక్షణతో మంచి విలువలతో కూడిన విద్య నేర్చుకుని ఉద్యగం సాధించి ఉన్నంతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, కమురున్నిసా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముందస్తు సంక్రాంతి సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్‌: నగరంలోని సంతపేటలో ఆర్కిడ్స్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో కనులు విందుగా కనిపించారు. ప్రత్యేకంగా భోగి మంటలు, విద్యార్థులపై భోగి పళ్ళను వేయటం, హరిదాసు వేషధారణలో పద్యాలపన విశేషంగా అలరించాయి. ఆ ప్రాంతాన్ని చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చింది అనిపించింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు కట్టారు విందు చేశారని సింగరాజు మీనా కుమారి తెలిపారు. కలలతో పాటు క్రీడలను చదువులోనూ రాణించి తల్లిదండ్రులకు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలే లక్ష్యంగా ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అజయ్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదేవిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

**కేరళ హై స్కూల్లో...**

నగరంలోని కోటవీధిలోగల కేరళ హైస్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజు మాస్టారు హాజరై భోగిమంట వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. స్కూల్ కరస్పాండెంట్ శిబి మైకేల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సంక్రాంతి పండుగను తల్లిదండ్రుల సంరక్షణలో చక్కగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే పాఠశాల నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం బొమ్మలకొల్లు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైమా సిబి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఇతర బృందం తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

## నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్‌: నగరంలోని లాయర్ పేటలోని నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్లో సోమవారం సంప్రదాయ దుస్తులతో ముందస్తుగా భోగి మంట వేసి, పొంగలి పొంగించి అత్యంత ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ సిఓ, ఒలంపియాడ్ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రాంతి అంటారని అలాగే తెలుగు రాష్ట్రాలలోనూ, తమిళనాడులోను ఈ పండుగను విశిష్టంగా జరుపుకుంటారని ఈ పండుగను ఆంధ్రులు పెద్ద పండుగగా, రైతుల పండుగగా జరుపుకుంటారని అలాగే మతాతీతమైన పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి అని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆట, పాటల తోటి, సంప్రదాయ దుస్తుల తోటి సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణస్కూల్స్ ఏజియమ్ పెద్దిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

### 'స్పందన'లో జేసీకి తెలుగు యువత వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్‌: జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. సోమవారం ప్రకాశం భవనంలో స్పందనలో జేసీని కలిసి వినతి పత్రం అందజేశారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతను జగన్‌రెడ్డి నిమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసులు, ఒంగోలు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోడేపూడి శివప్రసాద్, స్వరూప్, పిన్ని దేవప్రసాద్, ఉమర్, దయానంద్, బి.శ్రీను, ఉండవల్లి రాము, షాకీర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 12 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం



టంగుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో అనుమతి లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న జరుగుమల్లి మండలం, జరుగుమల్లి గ్రామానికి చెందిన కల్లగుంట శ్రీనివాసరావును అరెస్టు చేసినట్లు ఎస్సై ఖాదర్ భాషా తెలిపారు. అరెస్టు చేసిన శ్రీనివాసరావు వద్ద నుండి 12 లిక్కర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ భాషా తెలిపారు. గత నెల రోజుల నుండి టంగుటూరులో అనుమతి లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న మద్యం అమ్మే వ్యాపారుల పై ఎస్సై ఖాదర్బాషా ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొనటంతో మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## 8 వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్‌: విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి పి సుజాత తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చదువులో వెనక పడకుండా ఉండేందుకు కొసమే సీఎం జగన్మోహన్ రెడ్డి ట్యాబులు పంపిణీ చేశారన్నారు. ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్ విషయాలతో పాటు ట్యాబ్లు పంపిణీ చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర యాప్‌లను డౌన్లోడ్ చేసుకోకూడదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతమ్మ, సీనియర్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రమేష్, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, సచివాలయం 2 కార్యదర్శి ఆల్లెయ్య పాల్గొన్నారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మార్టూరు, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోనే కొల్లలపూడి గ్రామంలో నీలం ప్రకాష్‌కుమార్ 8మంది రైతులకు దలవకి 5ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేయాలని, ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ పెట్టుబడి అవుతుందని వారికి తెలియజేశారు. అదేవిధంగా రైతులు పొలంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేయడానికి ముందుకు వచ్చారు. వారికి నారుమడి పోయటానికి విత్తన శుద్ధి చేయడానికి వారి వద్దకు బీజామృతం తయారు చేసి విత్తన శుద్ధి చేశారు. అలాగే శివశంకర్ ఏటిఎం మోడల్ చేయడానికి భూమిని చదును చేసుకున్నారు.

## ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలి

### మున్సిపల్ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన ఉడా చైర్మన్ మీనాకుమారి



ఒంగోలు, మేజర్‌న్యూస్‌: 16వ డివిజన్ బాలాజీ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉడా చైర్మన్ సింగరాజు మీనాకుమారి చేతుల మీదుగా ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా చైర్పన్ సింగరాజు మీనా కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నాడు -నేడు పథకం కింద స్కూల్స్‌ను ఆధునికరించడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్నం జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశ పెట్టడమే జరిగిందన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థులు భారం కాకూడదని అమ్మ ఒడి పథకం కింద తల్లిదండ్రులకు నగదు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ నాగభూషణంతో కలిసి హుడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి ట్యాబ్‌లు అందించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా చిన్నారులకు భోగిపళ్ళను పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, టీవీ ప్రసాద్, విశ్వనాథ్, సీఎం ప్రసాద్, బివి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్‌:రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి 1998 బ్యాంచ్ పోలీసులు ఆర్థిక చేయూతను అందజేశారు. గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి.పూర్ణమల్లేశ్వరరావు సతీమణి శివ పార్వతికి 1998 బ్యాచ్‌కు చెందిన పోలీసులు తమ వంతు సాయంగా సేకరించిన మొత్తం రూ.1లక్ష36వేల నగదును సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మలిక గర్గ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఎస్పీ అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల అండగా ఉంటానని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన తమ సహోద్యోగి కుటుంబానికి 1998 తోటి బ్యాచ్ పోలీసులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 1998 తోటి బ్యాచ్ పోలీసులు ఎన్.శ్రీనివాసరావు, జి.పూర్ణచంద్రరావు, ఎస్.కే ఖాదర్ ఉన్నారు.

## ఆప్కాస్ ఎండీతో వినుకొండ రాజారావు బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్‌: విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరావుని మర్యాదపూర్వకంగా వినుకొండ రాజారావు బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ రక్షిత నీటి సరఫరా విభాగాలలో వివిధ స్కీములలో వివిధ క్యాడర్లుగా పనిచేస్తున్న 25 సంవత్సరాలుగా ఎటువంటి భరోసా లేని వర్కర్లకు ప్రభుత్వం ఆప్కాస్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వెట్టిచాకిరి నుండి విముక్తి చేయమని యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులు చిన్నకొండయ్య, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్ తదితరులు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ జనరల్ మేనేజర్ నాగ ప్రసాద్ పాల్గొన్నారు.












# అసెంబ్లీకి 160 గిత్తలు

- 70 శాతం పూర్తయిన పోలవరాన్ని ఆటకెక్కించిన సైకో
- ప్రాజెక్ట్‌లను నిర్వర్యం చేసిన సీఎం జగన్‌రెడ్డి
- రాష్ట్రానికి పట్టిన పీడ త్వరలోనే పోతుంది: ఎమెల్యే గొట్టిపాటి
- జగన్ నరరూప రాక్షసుడు: జి.వి.ఆంజనేయులు
- జనసేన, తెదేపా కలయికతో రాష్ట్రానికి మంచి రోజులు
- భారీ స్థాయిలో ఎడ్ల పందేల నిర్వహణ అభినందనీయం
- జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనకు తరలివస్తున్న ప్రజలు
- మూడో రోజు హోరాహోరీగా కొనసాగిన ఎడ్ల బల ప్రదర్శన

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు జాతి గిత్తలు మాదిరిగానే మరో మూడు నెలల్లో టిడిపి, జనసేన గిత్తలు అసెంబ్లీకి వెళ్తారని సైకో జగన్ రెడ్డి పాలనలో ప్రజలు విసుగు చెందారని అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దర్శిలో గత మూడు రోజులు నుంచి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ముఖ్యఅధితులుగా అద్దంకి ఎమెల్యే గొట్టిపాటి రవికుమార్, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమెల్యే జి.వి.ఆంజనేయులు, దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమెల్యే రవికుమార్ మాట్లాడుతూ వై.సి.పి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని, యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. దేశానికి సంపద యువత అని అటువంటి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని దుయ్యబట్టారు. టిడిపి హయాంలో 70 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను రివర్స్ టెండరింగ్ పేరుతో జగన్‌రెడ్డి నాశనం చేసాడన్నారు. జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పట్టిన పీడ అని, అది తొందరలోనే తొలిగిపోతుందని చెప్పారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ మూడు గేట్లు దెబ్బతిన్నా ఇంతవరకు గేట్లు పెట్టలేదని, అలాంటి సైకో మూడు రాజధానులు కడతా అనడం హాస్యాస్పందమని అన్నారు. రాజధాని రైతులు ఉసురు తగలి వైకాపా కాలగర్భంలో కలిసిపోతుందన్నారు. అధికారులు బదిలీ కావడం చూసాం కానీ ఎమెల్యే బదిలీ అవటం ఎప్పుడన్నా చూసారా అన్నారు. ఒక ఊరులో బంగారం కాంది మరొక ఊర్లో బంగారం అవుతుందా అని ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో పోటీలు ఏర్పాటు చేసిన గరికపాటి వెంకట్‌ను అభినందించారు. వినుకొండ మాజీ ఎమెల్యే మాట్లాడుతూ జగన్ రెడ్డి నర రూపారక్షడని, తన బాబాయిని తమ పార్టీ వాళ్లే చంపితే గుండెపోటు అని, ప్రతి పక్ష నాయకులు పై చంపారని ప్రచారం చేసుకున్నారని ధ్వజమెత్తారు. ఈ హత్య గురుంచి రాష్ట్ర ప్రజలకు ఎవ్వరు చంపించారో, ఎందుకు చంపారో తెలుసని, జగన్‌రెడ్డి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఇంత భారీ స్థాయిలో పందేలు ఏర్పాటు చేసిన గరికపాటి వెంకట్‌ను అభినందించారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి భరించే పరిస్థితిలో ప్రజలు లేరని, ఆయన ఇంటికిపోవటం ఖాయం అన్నారు. ఎడ్ల పోటీలను టిడిపి నాయకులు ప్రారంభించారు, అనంతరం రవికుమార్, జి.వి.ఆంజనేయులు, నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, ముండ్లమూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, నియోజకవర్గం నాయకులు కలవకొలను చంద్రశేఖర్, 19 వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు యాదగిరివాసులను గరికపాటి వెంకట్, బోటుకు రమేష్‌బాబు సన్మానించారు.

### ఒంగోలు జాతి ఖ్యాతిని వ్యాపింపజేస్తున్న గరికపాటి: గోనుగుంట్ల

దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాటు చేసి ఒంగోలు జాతి ఖ్యాతిని వ్యాపింప జేస్తున్నారని, ఇది ప్రజాసేవతో సమానమని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. దర్శిలో గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గోనుగుంట్ల మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజలకు భద్రత లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థను సమూలంగా నాశనం చేశారని, ఉద్యోగులు, రైతులు, కార్మికులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా వారి సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమంటే ఇంట్లో కూర్చొని పబ్‌జి గేమ్ ఆడుకోవటం కాదన్నారు. తల్లిని, చెల్లిని పట్టించుకోని ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళల సమస్యలు ఏం పరిష్కరిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో జగన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం ప్రగతిపథంలో నడవాలన్నా, అభివృద్ధి పథంలో పయనించాలన్న చంద్రబాబుకే సాధ్యం అన్నారు. టిడిపి, జనసేన కలయికతో సైకోరెడ్డిని వందరోజుల్లో ఇంటికి పంపించటం ఖాయమని తెలియజేశారు.

### ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా: గరికపాటి

దర్శి నియోజకవర్గం ప్రజలు ఆదరించి, అశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని, రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. జాతీయ




స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు రోజులు నుంచి ఎడ్ల బల ప్రదర్శన హోరాహోరీగా, విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంతో పాటు పలు జిల్లాల నుంచి, తెలంగాణ నుంచి ఎడ్ల బల ప్రదర్శన చూసేందుకు పోషకులు, అభిమానులు తరలివచ్చారు. ఎడ్ల బల ప్రదర్శన గ్రౌండ్‌లో గరికపాటి వెంకట్ తిరుగుతూ రైతులు, పశుపోషకులు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరచాలనం చేస్తూ, అందరి యోగక్షేమాలు తెలుసుకుంటూ సభా ప్రాంగణం అంతా కలియతిరిగారు. ఆయన వెంట దర్శి జనసేన ఇంచార్జ్ బోటుకు రమేష్, జనసేన నాయకులు యేసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దూసుకు వెళుతున్న గరికపాటి

దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ముందస్తు వ్యూహంతో ముందుకు వెలుతున్నారు. డిసెంబర్ 20న దర్శికి వచ్చిన ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అదేరోజు అంగన్వాడీల ధర్నాకు మద్దతు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు ధర్నా సమయంలో భోజన వసతి కల్పిస్తామని చెప్పారు. పి.జి.ఎన్ కాంప్లెక్స్‌లో జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని నియోజకవర్గంలోని పాస్టర్ దంపతులకు దుస్తులు పంపిణీ చేశారు. 24న ముండ్లమూరు శంకరాపురం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. అదే రోజు హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. హై స్కూల్ గ్రౌండ్ లో 50 అడుగుల క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేశారు. స్వర్గీయ వంగవీటి రంగా వర్ధంతిని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించి, మండలం పలు వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దర్శి ఎస్సీ కాలనీ, రాజంపల్లి, గ్రామాలలో వితంతువులకు దుస్తులు పంపిణీ చేశార. జనవరి ఒకటిన దర్శిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. 6 నుంచి 9 వరకు జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. బల ప్రదర్శనకు వచ్చిన ప్రేక్షకులకు నాలుగు రోజులు పాటు రెండు పూటలా భోజన ఏర్పాట్లు చేశారు. అక్కడే విద్యుత్ ప్రభ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలను కలుపుకొని గరికపాటి వెంకట్ దూసుకెళ్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### ఆరు పళ్ళ విభాగంలో విజేత గరికపాటి ఎడ్ల జత

దర్శి లో మూడు రోజుల నుంచి హోరాహోరీగా ఎడ్ల బల ప్రదర్శన కొనసాగుతున్నాయి. ప్రేక్షకులు కేరింతలు, ఈలలు మధ్య ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఆరు పళ్ళ విభాగంలో మొత్తం 21 జతలు పాల్గొన్నాయి. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన జనసేన నాయకులు గరికపాటి వెంకట్‌కు చెందిన ఎడ్ల జత 4117.7 అడుగుల దూరాన్ని లాగి ప్రధమస్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాల ముప్పాళ్ల గ్రామానికి చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి ఎడ్ల జత 4090.6 అడుగుల లాగి ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండాబాలవారిపాలెం గ్రామానికి చెందిన గూడావల్లి లక్ష్మిదీక్షిత చౌదరి ఎడ్ల జత 3727.4 అడుగులు దూరాన్ని లాగి తృతీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామానికి చెందిన సుంకన్న అండ్ బ్రదర్స్ ఎడ్ల జత 3632.3 అడుగులు దూరం లాగి నాల్గో స్థానాన్ని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం దొప్పలపూడి గ్రామానికి చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్ల జత 3631.5 అడుగులు దూరాన్ని లాగి ఐదో స్థానాన్ని దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా డోన్ మండలం మల్లెల గ్రామానికి చెందిన షేక్ మహిమున్నా ఎడ్ల జత 3441.5 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని దక్కించుకున్నాయి. బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన గౌతకట్ల వెంకట కృష్ణయ్య యాదవ్ ఎడ్ల జత 3300 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానం దక్కించుకున్నాయి. కర్నూల్ జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి. ఎల్.కె బుల్స్ శాసంకా, శ్రేయ ఎడ్ల జత 3300 అడుగులు లాగి ఎనిమిదో స్థానం దక్కించుకున్నాయి. వై.ఎస్.ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం దాసరిపల్లె గ్రామానికి చెందిన ములకల చిన్నవీరన్న ఎడ్ల జత 3250 అడుగుల దూరాన్ని లాగి తొమ్మిదో స్థానాన్ని దక్కించు కున్నాయి. విజేతలు అయినా ఎడ్ల జత యజమానులకు జనసేన నాయకులు గరికపాటి వెంకట్ బహుమతులను అందజేసి ఘనంగా సన్మానించారు.









## నేడు పోటీలో రూ.2 కోట్ల విలువైన భీముడు, ఛత్రపతి

దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. చివరిరోజు రూ.2 కోట్లతో కొనుగులు చేసిన ఎడ్ల జత పాల్గొనున్నాయి. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ఎస్.ఎస్.బుల్స్ ఈ పోటీలో తలపడుతుండటంతో మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెనాలి పట్టణానికి చెందిన సజ్జ అశ్వచౌదరి, సతీష్‌చౌదరి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఒంగోలు జాతి ఎడ్లపై మక్కువతో పందెపు ఎడ్లను మేపుతున్నారు. రూ.2 కోట్లతో రెండు వృషభరాజాలను కొనుగోలు చేశారు. భీముడు, ఛత్రపతిగా వాటికి నామకరణం చేశారు. వాటిని చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు.



# జగన్ పాలనలో సంక్షోభ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్: ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అల్లకల్లోలం అయిందని, సంక్షేమం పూర్తిగా మరుగున పడిందని, రైతు, యువత భవిష్యత్తు నాశనమైందని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఔఎరిక్షన్ బాబులి మాట్లాడుతూ యువత భవితను చీకట్లో నెట్టేసిన జగన్ రెడ్డి, అన్నా క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్ ఇదీ జగన్ రెడ్డి ట్రాక్ రికార్డ్, రైతుల ఆత్మహత్యల్లో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని రెండవ స్థానం తీసుకొచ్చారు. రైతుకు ఉరితాడు వేసి వ్యవసాయ వ్యవస్థ రద్దు చేసి, ఇరిగేషన్ వ్యవస్థను బలిచేసిన సీఎం ఇతనే. ఎవరికో పుట్టిన బిడ్డకు జగన్ రెడ్డి రంగుల పిచ్చి, టిడ్కో ఇళ్లకు ప్రాజెక్టులకు పేర్లు పొలాల సరిహద్దులకు జగన్ బొమ్మలు, పట్టా పాసు బుక్కులపై, ఆఖరికి మరుగుదొడ్లపై కూడా జగన్ బొమ్మలు, నారాసుర రక్త చరిత్ర అని రాజకీయ లబ్ధి పొంది తండ్రి హత్యపై పోరాడుతున్న చెల్లిపైనే కేసు పెట్టిన ఘనుడు జగన్ రెడ్డి. కరెంటు బిల్లు చార్జీలు పూర్తిగా తగ్గిస్తానని చెప్పి 200 వచ్చే బిల్లును 2000 చేసింది జగన్ ప్రభుత్వం. జగన్ తన ఎమ్మెల్యేలను నమ్మడం లేదు, అలాగే జనం జగన్ ను నమ్మడం లేదు. త్వరలోనే ఇంటికి పంపడానికి రెడీగా ఉన్నారు. మద్యపాన నిషేధమని మహిళలు నమ్మించి ఏకంగా సొంత బ్రాండ్లు పెట్టి రెండింతల డబ్బును తన జేబులోకి పంపిస్తున్నాడు. ఇది జగన్ విశ్వసనీయత ఇదేనా మడమ తిప్పకపోవడం, మనం ఉద్యోగాలు తెచ్చాం, జగన్ గంజాయి తెచ్చాడు. టిడిపి హయాంలో టీచర్ ఉద్యోగాలు ఇచ్చాం జగన్ వాలంటీర్, మటన్ మార్ట్ ఉద్యోగాలు తెచ్చాడు. జనవరి వస్తే జాబు క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచాడు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి, 175కు 160 సీట్లు టిడిపి - జనసేన గెల్చుకుని ప్రభుత్వంలోకి రావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 14వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె 14వ రోజు గిద్దల నగర పంచాయతీల కొనసాగింది. 14వ రోజు కార్మికులు పట్టణంలో భిక్షటన చేయడం జరిగింది. సందర్భంగా సిఐటియు నాయకులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.థామస్, ఐ.చంటయ్య మాట్లాడుతూ 14 రోజుల నుండి కార్మికుల సమ్మె చేస్తుంటే కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మిక సంఘాల నాయకులతో చర్చలు అని పిలుస్తూ సమస్యలు పరిష్కరించకుండా చేస్తున్నారని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు బి.రంగయ్య, పి.రవి, వి.ఏసుబాబు పాల్గొన్నారు

## కృష్ణంశెట్టిపల్లె ఎస్సీ కాలనీలో తీరని నీటి కష్టాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టిపల్లె గ్రామంలోని ఎస్సీకాలనీలోని ప్రధాన డీప్ బోరులో భూగర్భజలం అడుగంటడంతో కాలనీవాసులకు నీటి కష్టాలు తప్పడం లేదు. గత 2 నెలల క్రితం ప్రధాన డీప్ బోరులో నీరు రావడం లేదని పంచాయతీ పాలకులు డీప్ బోరు లోని మోటారు, పైపులు తొలగించి పక్కన పడవేశారు. దీంతో ఉన్న సింగిల్ ఫేస్ డీప్ బోరు వద్ద వచ్చే కొద్దిపాటి నీటిని కాలనీవాసులు క్యూ కట్టి వంతుల వారీగా నీరు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవికాలం ప్రారంభం కాకముందే వాడుక నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని, రానున్న వేసవికాలంలో పరిస్థితి ఎలా ఉంటుందోనని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఎస్సీ కాలనీలోని నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## 12న ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శుక్రవారం జరగనున్నదని కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1987-1988 వ సంవత్సరం, పదవ తరగతి విద్యార్థుల గెట్ టుగెదర్ ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని వారు తెలిపారు.చిన్ననాటి మిత్రులు కలుసుకుని, అనంతరం, విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సత్కరిస్తామని వారు తెలిపారు.ఆ విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## పేదవానికి సంక్షేమ పథకాలు అందించటమే జగన్ లక్ష్యం: గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణ, రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ పాల్గొన్నారు. చెరుకుపల్లి మండలంలో నూతనంగా మంజూరు అయిన 245 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు 3000 రూపాయలు చేశారన్నారు. ఇచ్చిన హామీలలో 98% హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. అవ్వ తాతలకు పెద్ద కొడుకు లాగా సీఎం జగన్ వారి సంక్షేమాన్ని నిరంతరం ఆకాంక్షిస్తున్నాడని తెలిపారు.వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సీఎం జగన్ పేద ప్రజలకు అండగా ఉంటున్నారు అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్న ప్రసాద్, జెడ్పిటిసి సభ్యురాలు మర్రివాడ పావని ప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలు రెడ్డి,బాపట్ల జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చెన్ను కోటేశ్వరరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామినేని కోటేశ్వరరావు, సర్పంచ్ ల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు చీరాల ప్రసాద్‌రెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి తమ్మాజీ రావు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఆర్ ఐ మౌనిక పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన ఆవుల రమణమ్మ



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి మండల మహిళా నేత తిరగలదిదిన్నె టిడిపి బూత్ ఇంచార్జ్ ఆవుల రమణమ్మ కలిశారు. రా కదలిరా ఎన్నికల శంఖారావం పూరించడానికి కనిగిరికి వచ్చిన సందర్భంగా ములాకత్ కార్యక్రమంలో చంద్రబాబుతో కలిశారు. రాక్షస వైకాపా పాలనలో ప్రజలు విసుగుచెంది ఉన్నారని నిత్యవసరాలు ఆకాశాన్ని అంటడంతో కొనలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికల ఎప్పుడు వస్తాయి వైసిపిని బంగాళా ఖాతంలో కలిపి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సైకో పోవాలి సైకిల్ పాలన రావాలి అనే నినాదంతో తాము నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చంద్రబాబుకు తెలిపారు. ఎన్నికలకు 100 రోజులు సమయం మాత్రమే ఉందని సమయాన్ని వృధా చేయకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని చంద్రబాబు నాయుడు ఆవుల రమణమ్మకు సూచించారు.

## ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంక్రాంతి సంబరాలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు కొత్త బట్టలు ధరించి భోగి మంటలు వేసి ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పొంగళ్లు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని సంక్రాంతి శోభ వచ్చే విధంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ముగ్గుల పోటీలు, కోడిపందాలు, సంక్రాంతి గొబ్బెమ్మలు, ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు హరిదాసు వేషాలు, సాంప్రదాయ దుస్తులతో సందడి చేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులు పోటీలు పడి సంక్రాంతి సాంప్రదాయ దుస్తులైన పంచలు ధరించి ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి చిన్నారులకు భోగి పండ్లు పోశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ యు. జ్ఞాన ప్రకాష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు జంపాని శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు హెచ్ఎం కవిత మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధి కారులు పులిలాజర్, తురుమెళ్ళ నవీన్ కుమార్,పాఠశాల స్టాఫ్ సెక్రటరీ యరగళ్ల నాంచారయ్య, ఇన్చార్జి హెచ్ఎం వాకా శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు మోర్ల వెంకటేశ్వరరావు, చేబ్రోలు జకరయ్య, విశ్వేశ్వరరావు, కాటూరి కిషోర్ బాబు, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు ,శ్రీమన్నారాయణ, అత్తోట వెంకటేశ్వరరావు, వెంకటప్పయ్య సూరి, రాంబాబు, నరేంద్ర, ఆయుబ్, కిరణ్, ధ్యాన్ చంద్, పోతకమూరి జీసస్, చిరంజీవి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాక్షస పాలనకు చరమగీతం పాడాలి: డోలా శేషాద్రి



పామూరు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికలలో జగన్ రాక్షస పాలనకు ప్రజలు చమర గీతం పాడుతారని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి అన్నారు. సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డోలా శేషాద్రి మాట్లాడుతూ ఒకప్పుడు టిడిపి పిలుస్తుంది రా కదలిరా అన్న ఎన్టీఆర్ పిలుపునకు ప్రభంజనంలా కదిలి వచ్చినట్లుగానే నేడు టిడిపి, జనసేన ఇస్తున్న రా కదలిరా పిలుపునకు అంతకు మించి ప్రజలు ప్రభంజనంలా కలిసి వస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్ ను శాశ్వతంగా రాజకీయాల్లో లేకుండా చేయాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌ను వేదికగా చేసుకొని సైకో జగన్మోహన్ రెడ్డి ఎన్నో అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు చేశారని విమర్శిం చారు. అందుకోసమే నేడు ఎక్కడ చూసినా వైసీపీ పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతుం దన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే రానున్న ఎన్నికలలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి ఎమ్మెల్యేగా రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాల ంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు మండ్లా రమణయ్య పాల్గొన్నారు.

### చంద్రబాబును కలిసిన ఓరుగంటి సుబ్బమ్మ



టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును టిడిపి మహిళా నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ఓరుగంటి సుబ్బమ్మ కలిశారు. రా కదలిరా ఎన్నికల శంఖారావం పూరించడానికి కనిగిరికి చంద్రబాబు వచ్చిన సందర్భంగా ములాకత్ కార్యక్రమంలో చంద్రబాబుతో కలిశారు. సైకో పాలనను ఇంటికి సాగనంపేందుకు గ్రామ గ్రామాన వైసిపి చేసిన అరాచక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

## ఎమ్మెల్యే స్వామిని కలిసిన జనసేన నేతలు



కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, టంగుటూరు మండలం జనసేన నాయకులు, ముఖ్యంగా టంగుటూరు మండలంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను, రాబోయే రోజుల్లో రెండు పార్టీలు చేయబోయే టంగుటూరు మండలంలో ఉమ్మడి కార్యక్రమాలు గురించి, ఇరు పార్టీల సమన్వయం, విధివిధానాల గురించి కొండపిలో ఉమ్మడి పార్టీల విజయం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగు టూరు మండలం జనసేన పార్టీ నాయకులు రాజేష్, చిరం జీవి, సురేష్, విజయ్, రాజశేఖర్, గణేష్, కోటయ్య, ప్రవీణ్, రోశయ్య, అవినాష్, కొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.



## మునిసిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: జీతాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జరుగుతున్న ధర్నా కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లోనూ చంద్రబాబునాయుడు జీతాలు పెంచారని గుర్తు చేశారు. కానీ అనేక ఆశలు చూపి, వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ఉద్యోగులకు తమ సమస్యలు చెప్పుకునే హక్కు ఉంటుందని, కానీ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల ధర్నా పై ఉక్కుపాదం మోపి రకరకాలుగా బెదిరించడం దుర్మార్గమని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండ్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శీను, షేక్ సలాం, ఫిరోజ్, పిడికిటి రఘు, జియావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య ను పరిష్కరించండి

### సబ్ కలెక్టర్‌తో తెలుగు యువత నాయకులు

కందుకూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రం లో నిరుద్యోగ యువత యువత సమస్యల పట్ల చివరి ఏడాది అయినా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, రాష్టం లో మాదక ద్రవ్యాల



వినియోగం తగ్గించాలన్న డిమాండ్ తో కందుకూరు తెలుగు యువత నాయకులు కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక సారి కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారనిఅన్నారు. ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని ఆరోపించారు. గత టీడీపీ పాలనలో రెండు సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 18 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెదేపాదని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు రాష్ట్రం లోని యువతను బానిసలని చేసి వారి జీవితాలను నాశనం చేశారనిఆరోపించారు. అనంతరం సబ్‌కలెక్టర్ విద్యాదరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత నియోజక అధ్యక్షులు పొడపాటి మహేష్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సవిడబోయిన వెంకట కృష్ణ, తెలుగు యువత జిల్లా కార్యదర్శి చుండూరి శ్రీను, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ శతాక్షి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులను కలిసిన టిడిపి నాయకురాలు ఉన్నం నళినీదేవి

కందుకూరు, మేజన్యూస్: తెలుగుదేశం పార్టీలో చేరిన ఉన్నం నళీనిదేవి మర్యాదపూర్వకంగా నెల్లూరు జిల్లాలోని పలువురు టిడిపి సీనియర్ నాయకులను కలిశారు. సోమవారం ఆమె నెల్లూరులో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి నారాయణను కలిసి మాట్లాడారు. అనంతరం కందుకూరు



మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్‌ను నళినీదేవి కందుకూరులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా చేశారు: ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 26వ వార్డు కేసరగుంట కాలనీలో నిర్వహించారు. టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఒక్క ఛాన్స్ ఇస్తే, అభివృద్ధి చేయకపోగా, అప్పులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కందుకూరు పట్టణంలో ఏ కాలనీలోకి వెళ్ళిన తెలుగుదేశం పార్టీలో చేసిన అభివృద్ధి పనులు మాత్రమే దర్శనమిస్తున్నాయని, వైసిపి ప్రభుత్వం వచ్చాక కందుకూరు పట్టణంలో నూతన అభివృద్ధి పనులను మర్చిపోయారని విమర్శించారు. కాలనీవాసులు నాగేశ్వరావు తో మాట్లాడుతూ కాలువ లేక మురికి నీరు ఎక్కడక నిలబడిపోయి దోమలు బెడద ఎక్కువగా ఉందని, అనారోగ్యాల పాలవుతున్నామని వాపోయారు. గతంలో ముఖ్యమంత్రి కందుకూరు నియోజకవర్గ పర్యటన వచ్చినప్పుడు పట్టణ అభివృద్ధి కోసం కేటాయించిన కోట్లు రూపాయలు ఏమయ్యాయని, కల్లిబొల్లి మాటలతో ప్రజలను ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. ప్రజలంతా వైసీపీ నేతల కుట్రలను గమనించాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో



పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను వార్డు అధ్యక్షుడు అత్తంటి రత్తయ్య వార్డు నాయకులు చుండూరు శ్రీను, కల్లూరు వెంకటేశ్వర్లు ఉన్నం కొండలరావు ఉప్పుటూరు విష్ణు దామా రాంబాబు, పొన్నగంటి వెంకటరావు, నాయకులు చిలకపాటి మధుబాబు షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శీను, ముచ్చు వేణు, షేక్ సలాం, సవిడిపోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో అంబేద్కర్‌కు నివాళ్లు

కందుకూరు, మేజర్‌న్యూస్: జన భగీదరి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ విష్కరణ సందర్భంగా పట్టణం లోని తిక్కవరపు రామి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సభా కార్యక్రమాన్ని



ఆయన శృతి అర్థము నిర్వహిం చడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ డ్రాయింగ్ లాంటి పోటీలను నిర్వహించారు. గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరావు పూల ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పౌరశాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు,మస్తాన్వలి, సుబ్బారావు ,బాబురావు ,బి వి కాశీరత్నం, రాజశేఖర్ ,ఉష శిరీష అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించిన సబ్‌కలెక్టర్, కమీషనర్

కందుకూరు, మేజర్‌న్యూస్: జన్ దన్ భగీరథి వేడుకలలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సబ్‌కలెక్టర్ విద్యాదరి, మున్సిపల్



కమీషనర్ ఎస్ మనోహర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా మారు మాట్లాడుతూ భారతరాజ్యాంగనిర్మాత వేసిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌కు ఘననివాళ్ళు

కందుకూరు,మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ జనవరి 19 న విజయవాడ స్వరాజ్ మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తెలుగు జాతికి అంకితం చేయనున్న సందర్భంగా అంబేద్కర్ స్మృతి కార్యక్రమం లో భాగంగా కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోనే దూబగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద కందుకూరు మున్సిపల్ కమిషనర్ మనోహర్, సచివాలయ సిబ్బంది, సచివాలయ వైసిపి కన్వీనర్ పల్నాటి చెన్నయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం ముందు సచివాలయ సిబ్బంది, దూబ గుంట అంబేద్కర్ యూత్, పాఠశాల విద్యార్థులచే మున్సిపల్ కమిషనర్ ప్రతిజ్ఞ చేయించిచారు. కార్యక్రమంలో దూబగుంట అంబేద్కర్ యూత్ నాయకులు, బండి భగత్ సింగ్, ప్రసాద్, వేణు, నత్త నాగరాజు, పల్నాటి మాచర్ల, కేశవరావు, బండి సురేష్ తుమ్మ వేణు, తదితరులు పాల్గొన్నారు

## జగన్ విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

### -ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు యువత, మహిళలు, రైతులు మరియు విద్యా వంతులు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గారు పిలుపునిచ్చారు. ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతగా నష్టపోయిన



సందర్భం దేశంలో మరెక్కడా లేదని ప్రజా వేదిక కూల్చివేతతో పాలనను మొదలుపెట్టి, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. వ్యవసాయ శాఖ మూసేశారు ధాన్యం రైతు దగాపడ్డాడు అని పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు అన్నదాత ఆక్రందన, జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని ఎన్నో రికార్డులు.. రాష్ట్రన్ని కౌలు రైతుల ఆత్మహత్యలో రెండో స్థానంలో, రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో, రైతుల అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తీసుకొచ్చారని విమర్శించారు. వైకాపా పాలనలో యువత, నిరుద్యోగులకు ఒక డీఎస్సీ లేదు, పోలీసులు ఉద్యోగాలు భర్తీ కాలేదన్నారు. పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు భయపడుతున్నాయని ఆరోపించారు. పన్నుల పేరుతో రాష్ట్ర ప్రజల రక్తం పీలుస్తూ, పైకి మాత్రం ప్రజలను ఉద్ధరిస్తున్న మాయగాడు జగన్మోహన్ రెడ్డిఅని అన్నారు. అన్నా క్యాంటీన్, పండుగ కానుక, రైతు సబ్సిడీలు, బిసి పథకాలు తీసివేశాడని, 100 పైగా సంక్షేమ పథకాలు రద్దు చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో టిడ్కో ఇల్లు కడితే రంగులు వేసుకున్నాడనిఎద్దేవ చేశారు. మద్యపానం నిషేధం చెప్పి మహిళలు నమ్మించి ఏకంగా సొంత బ్రాండ్లు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం, 200 వచ్చే కరెంట్ బిల్లు 2000 చేయడం జగన్ రెడ్డికి సాధ్యమని విమర్శించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను నియోజకవర్గాలు మార్చినంత మాత్రాన ప్రజా మద్దతు రాదని, ఎన్నికల కోసం నువ్వు ఎన్ని చెత్త పాలిటిక్స్ చేసిన వైసీపీ ఓటమి తలరాతను ఎవరో మార్చలేరని, రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ తగిన రీతిలో బుద్ధి చెప్పాలని నాగేశ్వరరావు అన్నారు.

## పలుకూరులో ఘనంగా జన్ దన్ భగీరథి వేడుకలు

కందుకూరు,మేజర్‌న్యూస్: మండలంలోని పలుకూరు గ్రామంలో సర్పంచ్ వీరమల్లు శ్రీను ఆధ్వర్యంలో జన్ దన్ భగీరథి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు



లర్పించారు. అనంతరం సర్పంచ్ వీరమల్లు శ్రీను మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఈ నెల 19 వ తేదీన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జంగం భగీరథ పేరుతో జనవరి 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు తీసుకునే కార్యక్రమాలు ప్రజలలో అంబేద్కర్ చరిత్రలు నిలిచిపోతాయని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా జగన్ ప్రభుత్వం పాటిస్తున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి విజయ కుమార్, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోర్లుదండలతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు



అద్దంకి, మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ పోర్లుదండాలతో నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేప ట్టారు. మున్సిపల్ వర్కర్లు చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజు కొనసాగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురు కార్మికులందరూ పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు అయినప్పటికీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపలేదన్నారు. రోజు యూనియన్ నాయకుల తో చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదాం, మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి







అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను మరియు అనారోగ్యంతో ఉన్నవారిని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన నాగిడి కొండయ్య భార్య ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి నివాసానికి వెళ్లి మృతురాలు నాగిడి కోటేశ్వరి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా పట్టణంలోని 11వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ గోచిపాతల ఐజాక్ ప్రభాకర్, తొమ్మిదవ వార్డులో నివాసముంటున్న కొత్తపల్లి శ్రీనివాసరావు తండ్రి హనుమంతరావు, 19వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత షేక్ మస్తాన్ వలి సోదరుడు షేక్ బొమ్మసా మరియు అదే వార్డుకు చెందిన కొండమది బ్రహ్మచారి ఇటీవల మృతి చెందగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 11 అవార్డులో నివాసం ఉంటున్న ప్రముఖ సామాజిక వేత్త పంతంగి జ్యోతయ్య ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# 28వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

అద్దంకి, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె 28వ రోజుకు చేరింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ పై యస్మా చట్టాన్ని ప్రయోగించటానికి వ్యతిరేకిస్తూ జీవో నెంబర్ 2 కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు శారద మాట్లాడుతూ తమపై యస్మా చట్టాన్ని ప్రయోగించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను, తమకు న్యాయపరంగా రావలసిన వాటిని అడుగుతున్నామని అన్నారు. గత 28 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి సీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తదితరులున్నారు.



# నివేదిత హైస్కూల్లో ఆంగ్ల భాషపై ప్రత్యేక శిక్షణ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సాధించడం కోసం నివేదిత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్




పి సుధాకర్ తెలిపారు. సోమవారం ఇంకొల్లులోని నివేదిత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఆంగ్ల భాష సామర్థ్య పరీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆంగ్ల భాషకు సంబంధించిన పదాలను విద్యార్థులకు క్విజ్ కార్యక్రమ రూపంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రంతోపాటు నగదు బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జి సుబ్బారావు, అకాడమిక్ డైరెక్టర్ వై. సుబ్బరామిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

# అంగన్వాడీలకు కనీసం వేతనాలివ్వాలి

కారంచేడు, మేజర్ న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం కూడా నిరవధిక సమ్మెను అంగన్‌వాడీ కార్యకర్తలు కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై ఆడిన మాట తప్పారని గుర్తు చేశారు. మా సమస్యలు పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్‌వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులున్నారు.



# 14న మండల స్థాయి ముగ్గుల పోటీలు

అద్దంకి, మేజర్ న్యూస్ : మండలంలోని వేలమూరిపాడు గ్రామంలో గల సీతారామస్వామి దేవస్థానం వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ, మా ఊరు అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ తెలిపారు. రోటరీ క్లబ్ మరియు మా ఊరు అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 14వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నాలుగు గంటల వరకు ఈ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి మండల తాసిల్దార్ జి వి సుబ్బారెడ్డి హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేస్తారని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతిగా 7116, ద్వితీయ బహుమతిగా 5116, తృతీయ బహుమతిగా 3116, నాలుగు, ఐదు బహుమతులు వరుసగా 2116,1116 లను అందజేస్తున్నట్లు వివరించారు. పోటీలలో పాల్గొనేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పేర్లను నమోదు చేసుకునేవారు అద్దంకిలో గల ఆకృతి షాపింగ్ మాల్, నవయుగ స్వీట్ షాప్ మరియు కావ్య మెస్ ల నందు ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో భారతీయ సంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయడమేగాక మహిళలలో సామాజిక సమైక్యత పెంపొందుతుందని మా ఊరు అభివృద్ధి కమిటీ చైర్మన్ బబ్బూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పూర్తి వివరాలకు 9347774141,9866738093 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# మాకు అండగా ఉంటే మద్దతు ఇస్తాం

చీరాల, మేజర్‌న్యూస్: మాకు అండగా ఉన్న నాయకులకే మాత్రమే మద్దతు ఇస్తాం అని ప్రజా ఐక్య వేదిక క్రిస్టియన్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో సోమవారం అంబేద్కర్ వాదుల ఆత్మీయ సమావేశం నిర్వ హించగా ముఖ్య అతిథిగా గుమ్మడి ఏసురత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ



కబ్జాదారులకు రెవిన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని మండి పడ్డారు. అర్హులకు న్యాయం చేసేందుకే అధికారులు ఉన్నారని, కబ్జాదారులకు కొంగుకాయవద్దని హితవు పలికారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారలేదని ధ్వజమెత్తారు. అంబేద్కర్ వాదులమని చెప్పుకుంటూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న నాయకులకు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతామన్నారు. పంచాయితీలోని ఎస్సీ, ఎస్టీ యువకులతో కమిటీ ఏర్పాటు చేసి హక్కుల కోసం పోరాటం చేశి నాయకులుగా తీర్చిదిద్దుతామని గుమ్మడి ఏసురత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు శివరాం ప్రసాద్, ఆర్ కుమారి, పులిపాటి రవి, స్వామి దాసు, చెన్నం చిట్టిబాబు, మార్పు దీనరాజు, మార్పు ఠాగూర్, మార్పు సతీష్, కాగిత ఆధామ్, సలగల కాలేబు, గుమ్మడి ఏసోబు, గుమ్మడి చంద్ర, దాసరి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'మద్దాళి' కి ఎస్పీ బాలు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు అందుకున్నారు. ఒంగోలు కల్చరల్ మీడియా



అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సరాగాలు ఈవెంట్ లో పాటల పోటీల పోటీలు నిర్వహించారు. చీమకుర్తిలో ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేయటం మరియు త్వరలో ఎస్పీ బాలు విగ్ర హాన్ని ఏర్పాటు చేయటం, అంతే కాకుండా విస్తృతంగా 2500కు పైగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టం, ఐదుసార్లు గౌరవడాక్టరేట్లు, 525కు పైగా అవార్డులు, పురస్కారాలు సాదించినందుకు మద్దాళి మాధవరావుకు ఎస్పీ బాలు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని తెలుగు మహిళా అధ్యక్షులు టి.అరుణ, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు, కల్చరల్ మీడియా అసోసియేషన్ ప్రతినిధి మూర్తి, అన్నమయ్య మురళి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు పి.పేరయ్య,గ్రందాలయ అసోసియేషన్ అధ్యక్షులు జి.గురువారెడ్డి, మండవ మురళీ కృష్ణ, ఎస్.కె.సర్దార్, రిటైర్డ్ వాణిజ్యపన్నుల శాఖ అధికారి ఆర్.సదానంద్‌రావు చేతుల మీదగా మద్దాళిని ఘనంగా సన్మానించి, మెమెంటోతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మద్దాళి మాధవరావు ఆలపించిన 'తొలిసంధ్య వేళ'లో పాటకు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. పురస్కారం అందుకున్న మద్దాళి మాధవరావుకు పలు స్వచ్ఛంద సంస్థలు, సాహిత్య సంస్థలు, కళాకారులు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పార్కు అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమణాలు తప్పక ప పాటించాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సూచించారు. స్థానిక 31వ వార్డులో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులను సోమవారం కరణం బలరాం మరియు అధికారులు, నాయకులతో కలిసి



పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ పార్కు పనులను త్వరగా పూర్తి చేసి, పిల్లలకు ఉపయోగం లోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, సల్లూరి అనిల్, కోలా శివ తదితర నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన జననేత సీఎం జగన్

**– పింఛన్ రూ.3 వేల పెంపుతో ఆనందం**

**– మండలంలో 6134 మందికి పింఛన్ రూ.1.84 కోటి**

**– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: ప్రతి పేదవాడికి ఇంటికి పెద్ద కొడుకులా నిలుస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిజమైన జననేత అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరై మాట్లాడుతూ పేదవర్గాల వారిని ఆర్థికంగా, సామాజికంగా న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఉద్దేశ్యమన్నారు. చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీమకుర్తి మండలంలో 6134 మందికి పింఛన్లుకు ప్రభుత్వం రూ.1.84 కోటి అందజేస్తుందన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు గుమ్మం వద్దకే వాలంటీర్లు అందిస్తున్నారన్నారు. ప్రతి నెల 1న ఉదయం 6 గంటలకల్లా తలుపు తట్టి గుడ్‌మార్నింగ్ చెప్పి అవ్వతాతలకు, అక్కాచెల్లెమ్మలకు వాలంటీర్లు పింఛన్ అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ప్రదాత జగనన్నను2024లో ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ రాఘవేంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలోని శంఖవరప్పాడు, ధర్మవరం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ



మాట్లాడుతూ శంఖవరప్పాడు గ్రామానికి చెందిన సోము రమణారెడ్డి సౌజన్యంతో శంఖవరపాడు జిల్లా పరిషత్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మరియు పాలం హనుమారెడ్డి సౌజన్యంతో ధర్మవరం జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, మాజీ అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస రావు, నర్రా శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఊటుకూరు శ్రీనివాసులు, నాగభూషణమ్మ, కపర్ది, లక్కరాజు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజి కాలువ పనులు ప్రారంభించిన కో ఆప్షన్ సభ్యులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డ్ షాద్ నగర్‌లో చాంద్ బాషా ఇంటి నుండి యాసం వెంకటేశ్వర్లు ఇంటి వరకు రూ.5 లక్షలు డ్రైనేజీ కాలువ పనులకు మంజూరు కాగా సోమవారం నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబుకి, చైర్మన్, వైస్ చైర్మన్, కో ఆప్షన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోటిరెడ్డి, దేమా శ్రీరాములు, పలువురు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# అద్దంకి గడ్డపై వైసీపీ జెండా ఎగరవేద్దాం

**- ఒక్కసారి ఓటు వేయండి మీ బిడ్డలా పని చేస్తా - వైయస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో హనీమిరెడ్డి**

పంగులూరు, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి నాకు ఓటు వేయండి. గెలిచి మీ బిడ్డ లాగా పని చేస్తా, అలా పనిచేయలేకపోతే నేనే రాజీనామా చేసి వెళ్ళిపోతాను .అని వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం లో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పానెం హనిమి రెడ్డి ప్రజలను ఉద్దేశించి అన్నారు. మండల కేంద్రమైన పంగులూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ యార్డులో, సోమవారం వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో హనీమిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంగులూరు విచ్చేసిన హనీమిరెడ్డికి మండల నాయకులు స్వయంపు హనుమంతరావు, వైసీపీ





నాయకులంతా ఘన స్వాగతం పలికారు. హనీమిరెడ్డిని వైసిపి నాయకులు, కార్యకర్తలు పంగులూరు లోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర నుండి గుర్రంపై ఎక్కించుకొని, జేజేలు పలుకుతూ, నినాదాలు చేసుకుంటూ ,బాణాసంచా పేలుస్తూ, ఊరేగింపుగా సభా స్థలికి తీసుకువచ్చారు. అక్కడ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీడీవో రామాంజనేయులు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో హనిమిరెడ్డి మాట్లాడుతూ నేను ఎక్కడో పుట్టాను, అద్దంకి వచ్చాను. అద్దంకి నియోజకవర్గ ప్రజలు నన్ను సొంత ఇంటి బిడ్డ లాగా, ఎక్కడో దూరపు ప్రదేశం నుంచి బిడ్డ ఇంటికి వస్తే ఎంత ప్రేమగా, ఆప్యాయతగా చూస్తారో, ఆ విధంగా ఇక్కడ ప్రజలు నన్ను చూస్తున్నారు. నాకు అద్దంకి ప్రజలకు ఏదో జన్మలో అనుబంధం ఉంటుంది. అందుకే నేను ఇక్కడికి వచ్చాను. ఈ ప్రజల అభిమానాన్ని నేను ఊహించుకోలేకపోతున్నాను. ఈ నేలకు, ఈ ప్రజలకు, నేను రుణపడి ఉన్నాను. ఈ రుణం ఎలా తీర్చుకోవాలో నాకు అర్థం కావట్లేదు. ఎంత ఖర్చైనా గెలిచి మీ రుణం కచ్చితంగా తీర్చుకుంటానని, హనిమీ రెడ్డి అన్నారు. 2024లో అద్దంకి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నాను. నన్ను ఆశీర్వదించండి. మీ రుణం తీర్చుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నన్ను ఇక్కడికి ఎందుకు పంపాడో తెలియదు గానీ , అద్దంకిలో ఎమ్మెల్యేగా గెలిచి వైసిపి జెండాను ఎగరవేసి, జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని నిజం చేస్తానని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్ ను డోర్ డెలివరీ చేస్తుందని, వేకువ జామునే వాలంటీర్లు వచ్చి తాతయ్యా, అవ్వ ఇదిగో పెన్షన్ తీసుకోండి అని చేతికి అందిస్తున్నారని, పెన్షన్ కోసం ఎక్కడికో వెళ్లి ఎదురుచూపులు చూసి, కళ్ళు కాయలు కాసేలా చూడాల్సిన అవసరం లేదని, దేశంలోనే కాదు ప్రపంచంలోనే కూడా ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అర్హులకు అందిస్తున్నారని హనిమిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఏదో ఒక రకంగా మేలు జరగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నాడని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఒక కొత్త పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు కాళ్లు మొక్కో, లంచాలు ఇచ్చి పింఛన్ తెచ్చుకోవాలని, ఇప్పుడు ఎవరి కాళ్లు మొక్కాల్సిన పనిలేదని, ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేకుండానే పెన్షన్లు, అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయని అన్నారు. ఈ మండలంలో ప్రతినెల రెండు కోట్ల 40 లక్షల రూపాయలు వస్తున్నాయని, ఇక పెన్షన్ కావాలని అడిగే వాళ్లే లేరని చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో



ఇకనుండి ప్రజలు కొత్త మార్పును చూడబోతున్నారని, నియోజవర్గంలోని ప్రతి వైసీపీ కార్యకర్తకు అండగా ఉంటానని, కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. అద్దంకిలో ఇల్లు తీసుకున్నానని, మీతోనే ఉంటానని చెప్పారు. ఎంపీడీవో



రామాంజనేయులు మాట్లాడుతూ పంగులూరు మండలంలో ఇప్పుడు కొత్తగా 122 కొత్త పింఛన్లు వచ్చాయని, వీటికి గాను మూడు లక్షల అరవై వేల రూపాయలు అదనంగా వచ్చి చేరాయని చెప్పారు. ఇప్పుడు మండలంలో మొత్తం 8,031 పింఛన్లు వస్తున్నాయని, వీటికి నెలకు రెండు కోట్ల 40 లక్షల రూపాయలు డబ్బులు వస్తున్నాయని చెప్పారు. అనంతరం పింఛన్లను పంపిణీ చేశారు. మండల నాయకులు స్వయంపు హనుమంతరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, పార్టీ ప్రచార జిల్లా అధ్యక్షుడు జంపాని రవిబాబు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బివి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పల్లపు రాము, పసుమర్తి సుధాకర్, ఏపిఎం జ్యోతి ప్రసాద్, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ జువ్వి రాము, స్వయంపు హనుమంతరావు, రేణింగవరం సర్పంచ్ హరిప్రసాద్ రెడ్డి, కొండమూరు సర్పంచి బండి శివకుమారి, మండల కో ఆప్షన్ నెంబరు కాసింఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్సిహెచ్ శ్రీనివాసరెడ్డి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదం



డ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు వేషధారణ ఎంతో చూడముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, కే.మమత, వై.వెంకట్ లక్ష్మి, పర్వీన్ జాకీర, హేమలత, మాబున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష, అంజలి, విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురంధేశ్వరి,



జిల్లా బీజేపీ అధ్యక్షులు పివి శివా రెడ్డి ఆదేశాల తో గిద్దలూరు పట్టణంలో పారిశుధ్య కార్మికుల సమ్మె కు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమ్మె ను నిర్లక్షం చేయడం వలన ఎక్కడ ఉన్న చెత్త అక్కడే ఉంటుంది అని దీనితో అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది అని కావున వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికుల సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది. ఇందులో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మునగ నూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు కొప్పరపు నాగేశ్వరరావు, నియోజక వర్గ ఎస్సీ మోర్చా నియోజక వర్గ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, బీజేపీ నాయకులు ఆవుల సురేష్ పాల్గొనడం జరిగింది.



# నారాయణ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని భాగ్యనగర్‌లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ వేదవతి పాల్గొన్నారు. మకర సంక్రాంతి విశిష్టతను వివరించారు. అన్నీ పండుగల్లో అతి పెద్ద పండుగ, ప్రజలందరూ వారి బంధువులతో కలిసి మెలిసి ఆందోత్సహాలతో చక్కగా జరుపుకుంటారని తెలిపారు. భోగి సంక్రాంతి, కనుమల విశిష్టతను, హరిదాసు, గంగిరెద్దుల ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగి మంటలు, రంగవల్లికం పోటీలు, గాలి పటాలు, భోగి పళ్ళు, పొంగలి కార్యక్రమాలతో పూర్తి పల్లెటూరి ఆహ్లాద వాతావరణం తలపించింది.

ఈ కార్యక్రమంలో ఏజీఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ వేదవతి, కో ఆర్డినేటర్ శరత్, మోహినీ, అనంతలక్ష్మి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు ద్రోహి జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి

## మీడియాతో టిడిపి నేతలు ధ్వజం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతు పక్షపాత ప్రభుత్వమని చెప్పుకునే వైసిపి హయాంలో రైతాంగానికి తీవ్ర నష్టంవాటిల్లిందని ఒంగోలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ శాఖను వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మూసి వేశారని విమర్శించారు. హార్టికల్చర్ అభివృద్ధి కుంటు పడిదన్నారు. రైతులు రోడ్డున పడ్డారన్నారు. పచ్చని రాష్ట్రంలో ముగ్గురు రైతులు ఆత్మహత్యలు కలచివేశా యన్నారు. అన్నదాతల ఆక్రందన ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కౌలు రైతు ఆత్మహత్య ల్లో రాష్ట్రం రెండో స్థానంలో నిలబెట్టిన ఘనత జగన్ దేనని ఎద్దేవాచేశారు. ధాన్యం కొనేవారే లేరని విమర్శించారు. మద్దతు ధర మాటే లేదని పేర్కొన్నారు. అన్నదాతకు బతుకు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్ లాంటి నగరాలను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. సంపద సృష్టికర్తగా చంద్రబాబు పేరుని పేర్కొన్నారు. అమ రావతి రాజధాగా మరో మూడు నెలల్లో ఊపిరి పీల్చుకుంటుందని పేర్కొన్నారు. వైసిపి 95శాతం ప్రజా మద్దతు కోల్పోయిందని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు జగన్‌ను గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ 175 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చిన వైసిపి ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, షైక్ కపిల్ బాషా, గుర్రాల రాజ్ విమల్, బెజవాడ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసం.. అరాచకం..

## గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్:

ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సంద ర్భం దేశంలో మరెక్కడా లేదు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని కూల్చేశాడు. రైతుకు ఉరి... ఇరిగేషన్ బలి..... వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మ హత్మలు. అన్నదాత ఆక్రందన ఇది.

జగన్ రికార్డులు ఏంటో తెలుసా... రాష్ట్రాన్ని కౌలు రౌతు ఆత్మహత్మలో రెండో స్థానంలో.... రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడు. ధాన్యం కొనేవారు లేరు... డ్రిప్ సబ్సిడీలు రావు. మద్దతు ధరకు మాటే లేదు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడు. ఈ రైతు ద్రోహి జగన్ ను రైతు లోకం క్షమించాలా? ఇరిగేషన్ తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కా దిగా సరిపోయింది అన్నట్లు జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా? మనం పట్టిసీమ కడితే నా మీద కోపంతో దాన్ని పాడు పెట్టాడు. బుద్ధున్నోడు ఇలా చేస్తాడా? రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడు. ఎంత నష్టమో ఆలోచించండి. ప్రాజెక్టులు కాదు కదా... కనీసం కాలువల్లో పూడిక తీయని ప్రభుత్వం ఇది. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారు. సిగ్గు సిగ్గు... ఈ ప్రభుత్వం పనీతీరు.

**చీకట్లో యువత భవిత....**

జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత. మన బిడ్డల జీవితాల్లో చీకట్లు.ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు...



పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు. పెట్టుబడులు లేవు. తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చాం.. జగన్ మాఫియా తెచ్చాడు. మనం పెట్టుబడులు తెచ్చాం... జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను తరిమేశాడు. మనం ఉద్యోగాలు తెచ్చాం. జగన్ గంజాయి తెచ్చాడు.

**ఎవరికో పుట్టిన బిడ్డకు.... రంగుల పిచ్చోడు.....**

జగన్ తీరు ఏంటంటే ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడు. మనం టిడ్కో ఇళ్లు కడితే అతను రంగులు వేసుకుంటాడు. మన ప్రాజెక్టులు కడితే అతని పేరు రాసుకుంటాడు. మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదేమన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టాపాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరపు చుట్టమా.. నాన్న తరపు చుట్టమా?

మరుగుదొడ్ల పైనా జగన్ బొమ్మలే. ఒక పని చెయ్యి లోపల కూడా నీ బొమ్మ వేసేయ్! చి చి.. అసలు వీళ్లను ఏమనాలో కూడా అర్థం కావడం లేదు. ఇలా ఎప్పుడైనా చూశారా తమ్ముళ్లూ?

**ఇదీ జగన్ విశ్వసనీయత!**

**ఇదేనా మడమ తిప్పకపోవడం అంటే....**

ఒక్క చాన్స్ అని ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాడు. అసలు విశ్వసనీయత నాతో పుట్టింది అని చెప్పుకొచ్చాడు. మడమతిప్పడం తెలీదు అన్నాడు. ఆ విశ్వసనీయత ఏ పాటిదో ఒక సారి చూద్దాం.

మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తాను అన్నాడు. కేసుల కోసం రాజీపడి మొదటి డిల్లీ మీటింగ్ లోనే మెడలు టపీమని దించాడు. ఇదీ జగన్ విశ్వసనీయత. మద్యపాన నిషేధం అని మహిళలను నమ్మించి.. ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి బూమ్ బూమ్ అమ్మాడు. నిషేదం చెయ్యకపోతే ఓట్లు అడగను అన్నాడా లేదా! అదీ విశ్వసనీయత. సిపిఎస్ రద్దు అని ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వడక పోవడం జగన్ మార్క్ విశ్వసనీయత. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగంలో రాష్ట్రాన్ని టాప్‌లో నిలపడం విశ్వసనీయత. కరెంట్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తాను అని. రూ.200 వచ్చే బిల్లును రూ.2000 చెయ్యడమే జగన్ తిరుగులేని విశ్వసనీయత. మనం నమ్మాలి.

**విజన్.... సంపద సృష్టి పేదరిక నిర్మూలన...**

మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి, నేడు తెలంగాణ టాప్ స్టేట్‌గా ఉంది. అంటే మనం చేసిన అభివృద్ధి, చంద్రబాబు తరువాత వచ్చిన సిఎంలు అన్నీ కూల్చివేసి ఉంటే... ఈ సైకోలా ఆలోచించి ఉంటే హైదరాబాద్ ఉండేదా?

మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్. రాసి పెట్టుకోండి. ప్రజా రాజాధాని పూర్తి చేస్తాం.

జగన్ తన ఎమ్మెల్యేలను నమ్మడం లేదు... జనం జగన్ ను నమ్మడం లేదు.. జగన్ పని అయిపోయింది. వైసీపీ 95 శాతం ప్రజా మద్దతు కోల్పోయింది. ఇది సర్వేల మాట.ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు ముక్త కంఠంతో ఎపి హేట్స్ జగన్ అన్నారు.

తన ఇంటి ముందు చెత్తను అటు ఇటు వేస్తూ బదిలీల పేరుతో చెత్త పాలిటిక్స్ చేస్తున్నాడు.

**జగన్ 175 మందిని మార్చినా... వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరు. ఇది సత్యం.**

ఈ సమావేశంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, పార్లమెంట్ ఉపాధ్య క్షులు గోపారపు గోపాల్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, కార్యదర్శి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, టిఎన్‌టియూసి అధ్యక్షులు ఉలాపు బాలచెన్నయ్య, పట్టణ రైతు అధ్యక్షులు ఎలిశెట్టి వెంకటప్ప, సీనియర్ టీడీపీ నాయకులు రాయప్రోలు సుబ్బరాయశర్మ, మాజీ సర్పంచ్ వలపపూరి ప్రసాద్, పాముల వెంకట రమణ, మోపూరి పుల్లయ్య యాదవ్, చిలకల రమణయ్య, ముద్దార్స్ శ్రీను పాల్గొన్నారు.

# ఎస్మా చట్ట ప్రయోగం సిగ్గు చేటు

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## 29వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

## మద్దతు తెలిపిన టిడిపి, కాంగ్రెస్, జనసేన, ప్రజా సంఘాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె సోమ వారంతో 29వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోడాన్ని తీవ్రంగా ఖండిం చారు. ప్రకాశం భవనం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరంలో ఉద్యోగులకు టిడిపి, కాంగ్రెస్, జనసేన, ప్రజా సంఘాలు నేతలు మద్దతు తెలి యజేశారు. మీ పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 24 గంటల నిరవధిక రిలే నిరాహారదీక్షలు 3వరోజు శిభిరాన్న ఎ.వి. పుల్లారావు ప్రారంభించారు. ఈదీక్షలో పొదిలి ప్రాజెక్టు నుంచి 8మంది దీక్షల్లో కూర్చున్నారు. దీక్షా శిబిరానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించగా ఎ.వి.పుల్లారావు ప్రారంభిస్తూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు కోసం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకా రం గ్రాట్యుటీ ఇవ్వాలని 28 రోజులుగా పోరా డుతుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ ఎస్మా విదించడం సరైందికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పమిడి వెంక ట్రావు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి యం.రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలుచేయకుండా జీవించే హక్కు ను కాలరాస్తున్న ప్రభుత్వం అంగన్వాడీ సేవలను ఎస్మా పరిధిలోకి తేవడం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉందన్నారు. జె.వి.వి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ నిత్యావసరాల పెరుగుదలకు అనుగుణంగా వేత నాలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంద న్నారు. అంగన్వాడీల సమ్మెకు రాజకీయ పార్టీలు మద్దతు తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ జిల్లా అధ్య క్షులు నూకసాని బాలాజీ, కామేపల్లి శ్రీని వాసరావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లాపార్టీ అధ్యక్షులు ఈదర సుధా కర్‌రెడ్డి, సిపిఐ (యం.యల్.) న్యూడెమో క్రసీ జిల్లా కార్యదర్శి సి.హెచ్.సాగర్, జనసేన జిల్లా అధ్యక్షులు యస్.కె. రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రావిపాటి అరుణ, ఇండి పెం డెంట్ లేబర్ పార్టీ నాయకులు సుందరంలు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# నిర్ణీత గడువులోపు బాధితులకు న్యాయం: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యం గా నిర్ణీత గడువులో అర్జీలను పరిష్కరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. పోలీసు కార్యా లయంలో నిర్వహిం చిన స్పందనలో 110 ఫిర్యాదులు అందాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ, పోలీస్ అధికారులు స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారు లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులలకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మున్సిపల్ కార్మికులకు భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పీ.వి.శివారెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు గిద్దలూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించవలసిందిగా బిజెపి గిద్దలూరు నాయకులు వారికి మద్దతు తెలపడం జరిగింది. ప్రపంచంలో ఏ దేశ ప్రధాని కూడా చేయని విధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేశారు ప్రయోగలో కుంభమేళ సందర్భంగా అక్కడ పనిచేసిన పారిశుద్ధ కార్మికులను వారిని గౌరవించి వారి పాదమును కడిగి సన్మానించి, వారి గౌరవాన్ని పెంచిన ఏకైక ప్రపంచ దేశాలలో గొప్ప నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల సమ్మె సోమవారం 14 రోజులకు చేరింది వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నాయకత్వం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడతల రమేష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి రెడ్డి మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు దూదేకుల బాదుల్లా, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి, మట్టిమల్ల పుల్లయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నున్నా వీర చక్రం, జిల్లా జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి చింతా బ్రహ్మం, బిజెపి నాయకుడు కాలవ పుల్లయ్య, ఎస్సీ మోర్చా కార్యదర్శి గోగు కొండయ్య, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం అమలు ఉపసంహరించుకోవాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై ఎస్మా అప్రజాంకంగా తెచ్చారని అది వెంటనే ఉపసంహరించుకోవాలని సోమవారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు 28వ రోజు సమ్మె బాట పట్టడం జరిగినది. ఈ సమ్మెకు జనం విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి.మాలకొండ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎస్మా అనేది భారత పార్లమెంటు చట్టం అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సందర్భాల్లో అమలు చేయడానికి రూపొందించుకున్న



చట్టమని, ఇది అంగన్వాడీలకు వర్తించదని ఆయన అన్నారు. ఈ చట్టం 1968లో రూపొందించబడిన చట్టమని 1971 ,81, 85 ,92, 2013లో పలు మార్పులు చేశారని, ఈ చట్టం ఇందిరాగాంధీ సమయంలో చట్టరూపుకంగా పెడితే ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం కూడా ఓడిపోయిందని, కార్మికులు గెలిచారని అటువంటిదే మరలాజరుగుతుందని అందుకనే వెంటనే ఈ చట్టం ఉపసంహరించుకోవాలని వారన్నారు. అనంతరం జిల్లా సిఐటి యునాయకులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ 26 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే అప్పుడు లేని చట్టము ఇప్పుడు తెచ్చారని పాఠశాలకు సంక్రాంతి సెలవులు తొమ్మిది నుంచి ఇస్తున్నారు కనుక భయపడి విధుల్లోకి చేరతారని ఎస్మా చట్టం తెచ్చారని భయపడే ప్రసక్తి లేదని సమ్మె ఎన్ని రోజులైనా కొనసాగుతుందని వారు హెచ్చరించారు. ప్రాజెక్టు అధ్యక్షులు ఎక్కండి రాధమ్మ మాట్లాడుతూ ఇలాంటి చట్టాలు ఇదివరకు చూశారని ఈ చట్టాలు మా అంగన్వాడికి వర్తించమని మా అంగన్వాడీలు ఎంతవరకైనా పోరాడుతారని పోరాడి సాధించుకుంటారని అదే ఈ ప్రభుత్వానికి గుణపాఠం అని, రాబోయే రోజుల్లో మా అంగన్వాడీలకు ఎవరు న్యాయం చేస్తారో వారికే మా మద్దతు అని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలుసుకొని మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారన్నారు. అనంతరం ఎస్మా చట్టం కాపీలని దగ్ధం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సోమ వెంకట శ్రీలక్ష్మి, అనురాధ, పద్మజ, దమ్ము పద్మావతి, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి ,విజయలక్ష్మి, సుధారాణి, పెద్దక్క, రిలేలో కూర్చోవడం జరిగినది.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు



పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు జరిపారు. గెలపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ బహుమతులను ఆంజనేయ పెయింటింగ్ షాపు యజమాని పి.వి.కొండారెడ్డి వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తారావాణి, హెచ్‌ఎం కరీమునాబీబీ, ఉపాధ్యాయులు బి.వి.రెడ్డి, ఓబులరెడ్డి, శైలజ, ప్రమీల, పద్మజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటను కలిసిన జడ్పీటీసీ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని, కొనకన మిట్ల జడ్పీటీసీ సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు సోమవారం ఒంగోలులో మర్యాద పూర్వకంగా కలిశారు. మాగుంటను కలిసిన వారిలో సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, కోనేటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపిటీసీ



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : మండలంలోని నాగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపిటీసీ కోండ్రు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువు కుని పాఠశాలకు మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు నిఖాలు ఉచితంగా జరిపించిన ప్రభుత్వ ఖాజి షేక్ నాయబ్ రసూల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బిలాల్ మజీద్ ప్రాంతానికి చెందిన కే.నాయబ్ రసూల్ కూతురు వివాహం, ఖాజా కూతురు వివాహం ఉచితంగా జరిపించి వివాహ పుస్తకములు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఖాజి మాట్లాడుతూ వివాహం జరుపుకొనే సమయంలో ముస్లిం సోదరులు ప్రభుత్వ ఖాజి కార్యలయం నందు 3 రోజుల ముందుగా



వివాహ దరఖాస్తు చేసుకోవాలని, వధూవరుల ఆధార్ కార్డులు, వయసు సంభందించిన సర్టిఫిటట్లతో, ఒక పెళ్ళి పత్రిక తీసుకొని వచ్చి ధరఖాస్తు చేసుకోవాలి అని ప్రభుత్వ ఖాజి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. అలాగే గిద్దలూరు పట్టణంలోని కొంతమంది పెళ్ళిలు చేసుకొనే వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేయుచున్నారు. అలాగే ఎవరు అంటే వారు దొంగ పెళ్లిలు చేస్తున్నారు. అలా చేస్తే ముస్లిం మ్యారేజ్ రికార్డ్స్ తారు మారు అయ్యే అవకాశం ఉన్నది అలా జరిగిన చో ప్రభుత్వం నుండి వచ్చు పథకాలు రావు అని ప్రభుత్వ ఖాజి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. పూర్తి సంచారం కొరకు ప్రభుత్వ ఖాజీని ముస్లిం సోదరులు సంప్రదించి, ఉచిత సలహా తీసుకొని, రికార్డెడ్ గా వివాహాలు చేసుకోవాలి అని తెలిపారు. సోమవారం జరిగిన ఉచిత వివాహ కార్యక్రమంలో సున్ని జమాయత్ అంజుమన్ కమిటి అధ్యక్షులు మౌలానా నబి రజా, హజరత్ దూదేకుల, ఉపాధ్యక్షులు పఠాన్ షుకుర్ ఖాన్, మస్తాన్ (లాడెన్),సెక్రటరీ నాయబ్ ఖాజా, నాయబ్ రసూల్ మొదలగు వారు పాల్గొన్నారు.



## ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిన యానాది కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు కరిపిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో జేపి చెరువు పంచాయతీలో నివాసం ఉంటున్న యానాది కుటుంబాలు కలిసికట్టుగా వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, నాడు తెలుగుదేశం హయాంలో ఎస్టీ సోదరులకు అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేసి రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్నాడన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం, సంక్షేమం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన లకు అన్నీ వర్గాల ప్రజలు మద్దతుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన యానాది కుటుంబాలకు చెందిన యాటగిరి పెద్ద రంగస్వామి, యాటగిరి చిన్నరంగస్వామి, యాటగిరి బాలకృష్ణ, పాముల చెంచులక్ష్మి, పాముల నరసింహులు, విజయ్ కుమార్, యాటగిరి లక్ష్మి రంగయ్య, పులి వీరయ్య, పులిచర్ల ఈరమ్మ, పులి ఆంజనేయులు, ఇండ్ల రంగలక్ష్మి దేవి, యాటగిరి రంగమ్మ, యాటగిరి తులశమ్మ మరియు టీడీపీ మండల అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, పఠాన్ సనాఉల్లాఖాన్, సొంటం కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్మా చట్టాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడిలు ఉరితాళ్ళతో నిరసన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం దగ్గర్లో అంగన్వాడీలు తమపై జగన్ ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టానికి నిరసనగా ఉరి తాళ్ళతో వినూత్న నిరసన చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి.స్వర్ణ ఏమున్న మాట్లాడుతూ తమపై ఎస్మా చట్టం ప్రయోగించినా సమ్మెను ఆపబోమని, ఇంకా ఉధృతం చేస్తామని అన్నారు.



సమ్మె చేసే హక్కు ప్రతి ఉద్యోగ కార్మికుడికి ఉందని సమ్మె ఎందుకు చేస్తున్నారు వారి సమస్యలు ఏమిటో పరిష్కరించకుండా ఎస్మా లాంటి చట్టాలను ప్రయోగించి అంగన్వాడిని భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వం అవివేకం అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య, అంగన్వాడి యూనియన్ నాయకులు విజయ, రవణమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ఉండే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : కొనకనమిట్ల మండలంలో నూతన ఫించన్ల పంపిణీ పండగలా జరుపుతున్నారు. అవ్వ తాతలతో కలిసి, జడ్పీటీసీ సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు సిఎం జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నిర్వహించారు. ఇచ్చిన మాట మేరకు సిఎం జగన్‌మోహనరెడ్డి ఫించన్ మూడు వేల రూపాయలు పెంచారన్నారు. వైస్ ఎంపిపి మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తొంబై శాతం పైగా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. జగన్‌మోహనరెడ్డిని మరొక సారి సిఎంగా చేసుకుని, సంక్షేమ పథకాలతో క్షేమంగా ఉండాలన్నారు. మంచి పాలన అందిస్తున్న జగన్‌మోహనరెడ్డికి మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, ఎస్‌సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామంలో ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఉలాపు శేఖర్ కుటుంబ సభ్యులకు గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ వారు రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ నగదును పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ ట్రెజరర్ త్రిమూర్తులు రెడ్డి, ఉలాపు రాముడు, గోర్ల పిచ్చయ్య, పాశం రమేష్, సూరా స్వామిరంగారెడ్డి, నాగిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, బీరం రఘునాథరెడ్డి, జి.ఎం.వలి, గోళ్ళ విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంలో ఉన్నటువంటి క్రీస్తు సంఘము నందు ఎర్రగొండపాలెం నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షులు సుందర రాజు గౌరవ అధ్యక్షులు డా.ఎమ్ఐ ప్రసాద్ రావు ఉపాధ్యక్షులు రెవ. రావూరి ఆనందరావు, పుల్లలచెరువు సెక్రటరి బ్రదర్ చాట్ల గంగయ్య (పెద్ద దోర్నాల జాయింట్ సెక్రటరీ రెవ. కొండెపోగు సామ్యేల్, త్రిపురాంతకం ట్రెజరర్: రెవ. బచ్చలకూరి సుందరయ్య, పెద్దారవీడు అడ్వైజర్స్ పాస్టర్ తంగిరాల యాకోబు, పెద్ద దోర్నాల రెవ వీరదాసు ఆశీర్వాదం, పుల్లలచెరువు ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ బ్రదర్ సింగా ఏసన్న, పెద్ద దోర్నాల పాస్టర్ బందెల కృపారావు, పుల్లలచెరువు పాస్టర్ కోట ఇస్రాయిల్ పుల్లలచెరువు, పాస్టర్ ఎనిబెర నాసరయ్య, పెద్దారవీడు పాస్టర్ మాకం జాన్‌రాజు, త్రిపురాంతకం రెవ చాట్ల కోటయ్య యర్రగొండపాలెం వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాస్టర్స్ విశ్వాసులు సేవకులు పాల్గొనడం జరిగినది.

## అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం దారుణం



పామూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం అక్రమం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. 28వ రోజు సోమవారం జరిగిన అంగన్వాడీల సమ్మె పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం సమీపంలోని రహదారి వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు టిడిపి, సిపిఎం, ఏఐటియుసి పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుట్ అమలు చేయకుండా సమ్మెను ఎస్మాతో నిషేధించడం జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి ఎస్మా ప్రయో గించడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి,పువ్వాడి వెంకటేశ్వ ర్లు(బెంగుళూరు), గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, తడికమళ్ళ సుబ్బారావు, గుత్తి మహేష్, ఖాజా రంతుల్లా, సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, షేక్ మస్తాన్, ఇస్మాయిల్ సమ్మెకు మద్దతు తెలిపారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులందరకు అందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల క్రితము ప్రజల వద్దకు వచ్చి వైకాపాకు ఒకసారి అవకాశం ఇవ్వమని అడిగినప్పుడు ప్రజలు నమ్మి నూట యాభై ఒకటి సీట్లు ఇచ్చి అధికారంలో కూర్చోబెట్టరని తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా రంజిక పాలన చేస్తున్నట్లు తెలిపారు. జవాబుదారి తనముతో తమ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. విదేశా విద్యా దీవెన కింద కోటి రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు 70 శాతం పదవులు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వం దేనిని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల రూపుమార్చి విద్యా విధానాన్ని మెరుగుపరిచినట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది నాడే జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల గుండె తడి తెలిసిన వ్యక్తి జగనన్నని తెలిపారు. నేడు గ్రామాలలో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య క్లినిక్ కేంద్రాలు ప్రజల పాలిట ఆధునిక దేవాలయాలని తెలిపారు. బైబిల్, కురానా, రామాయణం లాగా మేనిఫెస్టోను కూడా అంత పవిత్రంగా చూసి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు 3000 పెంచి జగనన్న ప్రజల హృదయాలను నిలిచిపోయారని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో వైకాపాను ఆదరించి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని మంత్రి సురేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల సమాఖ్య జిల్లా చైర్మన్ బొట్ల రామారావు మాట్లాడుతూ మండలంలోని నాయకులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీ విజయాన్ని కృషి చేసేలాగా చూడాలని మంత్రి దృష్టికి



తీసుకువచ్చారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు మంత్రి సురేష్ చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ ప్రత్యేక అధికారి నారద ముని, జడ్పీ సీఈఓ జాలి రెడ్డి, డిఆర్‌డిఎ పిడి వసుంధర, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు లింగంగుంట రవి బాబు, పుట్ట వెంకట్రావు, మండల వైకాపా అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీడీవో పి.రత్నజ్యోతి, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైకాపా సీనియర్ నాయ కులు ఆనం సత్యనారాయణ రెడ్డి, కే.హను మారెడ్డి వివిధ శాఖల అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సోమవారం మండలంలోని అయ్యలూరి వారిపల్లె పంచాయితీలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం సూచనలతో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం, గరీబ్ కళ్యాణ్ యోజన, జనఆరోగ్య యోజన, పోషణ యోజన, జన్ దన్ యోజన, అందరికీ ఆరోగ్యం ఇంటింటికీ మంచినీటి కుళాయిలు గురించి ఇతర కేంద్రప్రభుత్వ పథకాలను వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద మంజూరు అయిన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు జనఆరోగ్య యోజన పథకం కింద ఉచితంగా మందులు గ్రామస్థులకు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు,ఇఓపిఆర్డి సుందరరామయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ రమేష్, వైద్యాధికారి డాక్టర్ మహేష్, పంచాయితీ కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మ దేవి కొలుపులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రపురం గ్రామంలో వెలిసి ఉన్న ఎల్లమ్మ దేవి దేవస్థానంలో కొలుపులు వైభవంగా నిర్వహించారు. ఎల్లమ్మ దేవి కురుపుల కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు,గ్రామ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొడుగులూరి కిరణ్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పునాటి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకట్ చౌదరి, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి వెంకటలక్షమ్మ, దేవరపు రమణమ్మ, పునాటి భాస్కర్, మన్నే మాల్యాద్రి, దనేంకుల రవి, దనేంకుల వెంకటాద్రి, మన్నే చంద్రశేఖర్, శేషం మోషే పాల్గొన్నారు.

## 12న మండల సర్వ సభ్య సమావేశం



జరుగుమల్లి, మేజర్ న్యూస్: ఈనెల 12వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే.జలజాక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల కోఆప్షన్ నెంబర్, మండల వివిధ శాఖ అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు విద్యా జ్యోతి పుస్తకాలు పంపిణీ

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: విద్యా ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జడ్పిటిసి సభ్యురాలు గాజుల హేమలత తెలియజేశారు. సోమవారం వేమూరు,జంపని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లలో పదవ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా జ్యోతి పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, అదేవిధంగా మంచి ఫలితాలు సాధించేందుకుగాను విద్యార్థులకు అవసరమైనటువంటి పుస్తకాలు కూడా అందించడం జరుగుతుంది అన్నారు,పదవ తరగతి విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ అందుబాటులో ఉంటుందన్నారు,విద్యార్థులు ఈ పుస్తకా లను



సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు,కార్యక్రమంలో వేమూరు సొసైటీ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్,వైస్ ఎంపీపీ షేక్ బాజీ, కోఆప్షన్ సభ్యులు టీ సువర్ణ రాజు,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డివైన్ పాస్టర్ అసోసియేషన్ సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అర్బన్ కాలనీ గిద్దలూరు డివైన్ పాస్టర్ అసోషియేషన్ (జి.డి.పి.ఎ) మొదటి మీటింగ్ కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ నందు నిర్వహించారు. ప్రసిడెంట్ పాస్టర్ ఎఫ్రాంరావు మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు, ఎంత మనోహరము అని తెలియజేశారు. ఈ నెల 11, 12 తేదీలలో గాడ్స్ ప్రేయర్ టెంపుల్ నందు జరిగే రక్షణ సువార్త సభల పోస్టర్ ని ఆవిష్కరణ చేశారు. ఈ సభలకు కుటుంబ సమేత ముగా పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలనీ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు డివైన్ పాస్టర్ అసోషియేషన్



(జి.డి.పి.ఎ) ప్రెసిడెంట్ పాస్టర్ ఎఫ్రాంరావు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి.పాల్ కిశోర్, సెక్రటరీ ఆరెం యేసురత్నం, జాయింట్ సెక్రటరీ పాస్టర్ జగన్ పాల్, ఇ.సి.మెంబర్ పాస్టర్ దేవా, జనరల్ బాడీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు అందచేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నూతన పెన్షన్ కార్యక్రమాన్ని గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిద్దలూరు మండలానికి సంబంధించి దాదాపు 90 నూతన పెన్షన్లు ఇవాళ అందజేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోని అవ్వాతాతలు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని తమ



ఇంటి పెద్ద కొడుకులా భావిస్తున్నారు. సీఎం వైయస్ జగన్ ప్రభుత్వంలో నాకు పెన్షన్, నా భర్తకు వికలాంగుల కోటాలో పెన్షన్ ఇస్తున్నారు. రూ.2వేల పెన్షన్.. ఇప్పుడు రూ.3వేలు చేసి మాకు మేలు చేస్తున్నారు. ఈసారి కూడా వైస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండారు నోవెల్, గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, ఎంపీపీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో హేమలత, (యుఆర్‌డి) చెన్నారావు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# అన్ని రకాల మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలు

## కాలనీ ముఖ ద్వార నిర్మాణ పనులు ప్రారంభించిన ఇన్చార్జి హనిమిరెడ్డి







అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని వేలమూరిపాడు సమీపంలో గల జగనన్న కాలనీకి ముఖ ద్వార నిర్మాణ పనులను ఆయన సోమవారం ఉదయం ప్రారంభించారు. కమిషనర్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని ప్రతి పేదవానికి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాలనీలలో పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యాన్ని అందించడం జరిగిందని త్వరలోనే రోడ్లు డ్రైనేజీ కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీవాసులతో మాట్లాడారు.

కాలనీలో ఒకటి రెండు చోట్ల విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నామని, అదే విధంగా రాత్రి సమయంలో మందు బాబుల బెడద ఎక్కువగా ఉందని ఇన్చార్జి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఇంచార్జ్ హనీమిరెడ్డి వెంటనే విద్యుత్ అధికారులతోనూ పోలీసులతోనూ మాట్లాడారు. ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చని సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ గోవిందరెడ్డి, ఏఈ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ లెక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కన్నెబోయిన అనంతలక్ష్మి, వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులున్నారు.

## టిఆర్ఆర్ డిగ్రీకళాశాలలో ఫ్లవర్,ఫ్రూట్ గార్డెన్లు ప్రారంభం

కందుకూరు, మేజర్నూయస్: పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్లవర్, ఫ్రూట్ గార్డెన్లను ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్. యం. అంజి రెడ్డి ప్రారంభించారు. కళాశాలలో చేపట్టిన వివిధ హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం కోసం కళాశాలతో మహారాష్ట్రకు చెందిన గ్రీన్ వియో సొల్యూషన్స్ అనే సంస్థ ఒప్పందం కుదుర్చుకొని, కళాశాలకు వివిధ రకాల పండ్ల మొక్కలను



బహూకరించారు. మరియు వాటి పెంపకానికి కూడా తమ సహకారం ఉంటుం దని తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ హరిత కార్యక్రమాలను అభినందించడం జరిగింది. కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్పాట్ వాల్యేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, తమ కళాశాలకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ హరిత కళాశాలగా అవార్డు రావడానికి ఈ దాతల యొక్క సహకారం ఎంతో ఉందని, భవిష్యత్తులో కూడా ఈ హరిత క్యాంపస్ ను జాగ్రత్తగా కాపాడి కళాశాలకు మంచి పేరు తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గతంలో కళాశాల మౌలిక వసతుల సమకూర్చుటకై విరాళాలు అందజేసిన, జరుగుమల్లికి చెందిన మున్నంగి సీ ఫుడ్స్ డైరెక్టర్ రాజశేఖర్ , రామా రావు, సింగరాయకొండ పెరల్ డిష్టిల్లరీకి చెందిన శ్రీనివాస రావు పాల్గొన్నారు. కందుకూరు కి చెందిన పెట్రోల్ బంక్ నిర్వాహకులు నారాయణరావు,కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ ప్రసాద్ బాబు, అధ్యాపకులు డాక్టర్ ఎన్. తిరుపతి స్వామిని, బాలు నాయక్, ఐ. తిరుపాల్,షహనాజ్ బేగం, డాక్టర్ శంకర్రావు, కే .నరేష్ రాజా పాల్గొన్నారు.

## కొండికందుకూరులో జన్ భాగీదరి

కందుకూరు,మేజర్న్యూన్: మండలంలోని కొండికందుకూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అధ్యక్షతన జన్ భాగీదరి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి



నివాళులర్పించారు.గ్రామ సచివాలయం నందు సంతకాల సేకరణ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 125 అడుగుల విగ్రహం, స్మృతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాంబాబు, స్వప్న,సచివాలయ సిబ్బంది సాగర్, చారి, సాయిదుర్గ ,సుమాంజలి మరియు వాలంటీర్ మనోహర్ పాల్గొన్నారు.

## జగన్ అంగన్వాడీలను మోసం చేయడం దారుణం

### - టిడిపి సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు

కందుకూరు, మేజర్న్యూస్: సమస్యల పరిష్కారం కోసం గత 27రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మోపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తోకల వెకంటేశ్వర్లు మద్దతు తెలిపారు. సోమవారం ఆయన శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావం తెలిపారు. చిరు ఉద్యోగులైన అంగన్వాడీలు



కుటుంబాలను వదిలి రోడ్డుపై తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న ఉద్యమం మహిళా లోకానికి ఆదర్శమని తోకల వెంకటేశ్వర్లు అన్నారు. న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా సిఎం జగన్మోహన్రెడ్డి వారికి తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. అంగన్వాడీల విషయంలో జగన్ మాట ఇచ్చి మోసం చేయడం తగదన్నారు. ఈ సందర్బంగా తోకల వెంకటేశ్వర్లు ధర్నా చేస్తున్న అంగన్వాడీలకు తన వంతు సహకారంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా తెలుగుదేశంపార్టీ, తాను అండగా ఉంటామని తెలిపారు.

## వినోదంతో కూడిన విజ్ఞానం అవసరం

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్ధులకు వినోధంతో కూడిన విజ్ఞానం ఎంతో అవసరమని ప్రదానోపాద్యాయుడు బి సాల్మన్ రాజు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం స్థానిక పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థినీలకు సైన్సు చితలేఖన ముగ్గుల పోటీలను జిల్లా సైన్సు



కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్సు ప్రయోగాలు, మానవ శరీరం లోని అవయవాలు, పర్యావరణ స్పృహను కల్గించే ముగ్గుల పోటీలను నిర్వహించామని విజేతలకు బహుమతులను ప్రధానం చేశామని పవని భానుచంద్రమూర్తి మాస్టారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రాజేంధ్రప్రసాద్, వై గాంధీ, యల్లమందేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చింతాడ గిరినాథ్ సేవలు మరవలేనివి

పంగులూరు, మేజర్ న్యూస్: సమాజానికి చింతాడగిరినాథ్ చేసిన సేవలు మరువలేనివని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చ అనంత ఆచారి అన్నారు. పంగులూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ డాక్టర్ చింతాడ గిరినాథ్ శర్మ గారు శివైక్యము చెందిన కారణంగా ముప్పవరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ



కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా అనంతా చారి రాష్ట్ర నాయకులు బొల్లాపల్లి సిద్దు పూసపాటి సాంబశివరావు గారు పంగులూరు మండల అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు ఉండవల్లి బ్రహ్మయ్య కోళ్ల పూడి సురేష్, సిద్ధి సుబ్బారావు మచ్చా రాజేష్ ,చేకూరి చైతన్య ,కాజన అప్పయ్య చేబ్రోలు రవిచంద్ర, చలఃకూరి అనంతా రెడ్డి తిరుమల శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై

పొదిలి,మేజర్న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఎస్సై వెంకట సైదులు సోమవారం పరిశీలిం చారు. కాటూరివారిపాలెం, తల మల్ల, ఉప్పలపాడు, ఏలూరు, పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన ఎపిటిఫ్ పంగులూరు మండల శాఖ

పంగులూరు, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా పంగులూరు మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. మండల శాఖ, బోడపాటి సుబ్బారావు సహకారంతో పది వేల రూపాయల ఆర్థిక సహాయం సమగ్ర శిక్ష ఉద్యోగులైన ప్రసన్న, హరిబాబు, సురేష్, కోటేశ్వర రావు లకు అందజేశారు. ఈ



కార్ర్యమానికి ఎపిటిఫ్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి వి ఆర్ కె కిషోర్, మండల అధ్యక్షులు టి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి షేక్.రహంతుల్లా, ఉపాధ్యాయులు సాంబశివరావు, సుబ్బారావు, నారాయణ , లలితకుమారి , శ్యామసుందర్, మూర్తి, ప్రతాప్, రత్తయ్య, జయమ్మ, చిరంజీవశర్మా చారి, శ్రీనివాసరావు, శేషగిరి రావు, భాస్కరమూర్తి, వేణుబాబు, మారుతి, మమత,మస్తాన్ వలి తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంకు వాహనాలు ప్రారంభం

ఊచీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి చేతుల మీదుగా సెప్టిక్ ట్యాంకు వాహనాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం కరణం బలరాం సెప్టిక్ ట్యాంకు వాహనాలను అధికారులు, నాయకులతో కలిసి జెండాను



ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ సహకారంతో మంజూరు చేసిన ఎన్ఎస్కెఎఫ్డీసీ పథకాం ద్వారా సెప్టిక్ ట్యాంకులను సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, ఎస్సి కార్పోరేషన్ ఇడి అర్జున్నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు మరియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 28 వ రోజుకు చేరుకుంది. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు.ఎన్నికల ముందు అంగన్వాడీల వేతనాల పెంపుదలతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచిపోవడం సరికాదని వెంటనే హామీలు అమలు చేయాలన్నారు.నిరంకుశ ధోరణి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కేశవరావు ,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్ సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య,రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ఐద్వా నాయకులు ఎస్‌కే బషీర, శాంత కుమారి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం



బల్లికురవ, మేజర్‌న్యూస్: గత నెలలో మైచాంగ్ తుఫాన్ వల్ల ఇల్లు కూలిపోయిన మూడు కుటుంబాలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవిబాబు బాధ్యత కుటుంబాలకు అందించారు. మండల పరిధిలోని నక్కబొక్కల పాడు గ్రామానికి చెందిన జగ్రాజుపల్లి ఏలీయా, కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన రావూరి మాణిక్యమ్మ, వల్లాపల్లి గ్రామానికి చెందిన పాలం శ్రీనివాసరెడ్డి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, ఆయా గ్రామాల విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## రాయల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక రాయల్ హైస్కూల్, రాయల్ ప్రైమరీ స్కూల్ నందు ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లితండ్రులకు రంగవల్లులు (ముగ్గుల)పోటీలు, పిండివంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు విశే షంగా పాల్గొన్నారు, అంత ˊరించి పోతున్న మన సంప్రదా యాలను కళ్ళకు కట్టినట్లుగా ఈ కార్యక్ర మంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ . రవీంద్ర బాబు, స్వప్న, సంస్థ ఇంచార్జి మధు బాబు, ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం ప్రిన్సిపాల్ రాధిక, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: అమిగోస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి సంజీవ్ అన్నారు. సోమవారం కనిగిరి గవర్నమెంట్ హై స్కూల్ అమిగోస్ ఫౌండేషన్ ద్వారా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సంజీవ్ మాట్లాడుతూ అమిగోస్ ఫౌండేషన్ (గవర్నమెంట్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు) అమిగోస్ ఫౌండేషన్ ద్వారా గత సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించారని తెలిపారు.యువకులు సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు ఎన్.నారాయణ, నారాయణగుప్తా తిరుపతిరెడ్డి, జేమ్స్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటాం






త్రిపురాంతకం, మేజర్ న్యూస్. మండలంలోని ప్రజల సమస్యలను మండల సర్వసభ్య సమావేశాల్లో అన్ని శాఖల అధికారుల ద్వారా ప్రభుత్వం చేపట్టే పథకాలు వివరాలను తెలుసుకునేందుకు సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం మండల పరిషత్ సర్వసభ్య సమావేశపు హాలులో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాంబశివరావు అధ్యక్షత ఊహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ ప్రభుత్వం ప్రజలకు సరైన వైద్యం అందించేందుకు అన్ని రకాలుగా పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యంగా కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన అందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది వ్యాధి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని డాక్టర్ నాగేశ్వర రావు నాయక్ సమావేశంలో వెల్లడించారు. జాతీయ ఉపాధి హామీ పనుల్లో మొక్కలు పె %శీ%చుకున్న రైతులకు బిల్లులు చెల్లింపు జరగలేదని అందువల్ల రైతు నష్టపోయి ప్రభుత్వం. విమర్శకు గురవుతుందని ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయ రెడ్డి జ్యోతి సుబ్బారావులు సంబంధిత అధికారి సుజాతను ప్రశ్నించారు. త్వరలోనే విచారించి రైతులకు డబ్బులు చెల్లింపుచేసే విధంగాచర్యలు తీసుకుంటామని ఏ పీ ఓ.సుజాత సమాధానం ఇచ్చారు పశువైద్య శాఖ అధికారి సాంబశివరావు పశువులకు మేత పెంచుకునేందుకు గడ్డి జొ న్నలు ఐదు కేజీల జొన్నలు వంద రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలైన వారికి గృహ నిర్మాణ సంస్థ గృహాలు మంజూరు చేసి నిర్మిస్తామని చెప్పారని అందుకు గృహాలు నిర్మించనందున కాంట్రాక్టర్లు ద్వారా గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వ అనుమతి ఇచ్చిన ముందుగా డబ్బులు చెల్లించి అవసరమైన ఇసుక సిమెంటు కాంట్రాక్టు అందజేసినప్పటికీ గృహాలు నిర్మించకుండా వెళ్లిపోయారని సభలోని సభ్యులు సంబంధిత అధికారిని ప్రశ్నించగా కాంట్రాక్టర్.ను పిలిపించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఆంజనేయ రెడ్డి సుబ్బారావు ముసలయ్య జ్యోతి తదితర ఎంపిటిసి సభ్యులు ప్రశ్నించారు ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉన్నత స్థాయి అధికారులకు చేస్తామని సభ్యులు గట్టిగా నిలదీశారు ఈ విషయంలో సంబంధిత అధికారి కాంట్రాక్టర్ ని పిలిపించి గృహాలు నిర్మించేలా చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు నాగార్జు నసాగర్. కాలువ నుండి ఐదు రోజుల్లో తాగునీటి కోసం నీటి సరఫరా జరుగుతుందని సంబంధిత అధికారి సభ్యులకు తెలియజేశారు ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు కూడా ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న పథకాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన ఎంపీడీవో సాంబశివరావు మాట్లాడుతూ సర్వ సభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వాధికారులు అన్ని శాఖల్లో సక్రమంగా ఉద్యోగం చేయడం లేదని సభ్యులు ప్రశ్నించారు అందుకు సమాధానంగా ఎంపీడీవో సాంబశివరావు ఎంపీపీ సుబ్బారెడ్డిలు హాజరుకాని అధికారులపై కఠినంగా చర్యలు కునేందుకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకున్నందుకు వె ను కాడభోమని హాజరుకాని అధికారులను హెచ్చరించారు కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏరువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి



సహకారంతో సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు, హరిదాసు వేషాలు, భోగి మంటలు, కోలాటం మొదలైన కార్యక్రమాలు చేశారు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ముందస్తు సంక్రాతి వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రీడలలో రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్ము వెంకటయ్య, హైస్కూల్ హెడ్మాస్టర్ షేక్ ముంతాజ్ బేగం ,టీచర్స్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన డాక్టర్ ఏలూరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి ఎస్ఆర్ఎస్ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌ను కోరినట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు.

## 86 మందికి నూతన పెన్షన్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 4వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతన పెన్షన్ దారులు 86 మందిని అర్హులుగా గుర్తించి వారికి రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదుగా అందచేశారు. దీనికి సహకరించిన మండల స్థాయి అధికారులకు ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అధికారుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేపట్టేందుకు ఎంపీడీవో కు ప్రత్యేకంగా అభినందించారు.

## పి.నాయుడుపాలెం స్కూల్‌లో 'సంక్రాంతి సంబరాలు'



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె.సంపూర్ణ అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు, హరిదాసు వేషదారణలు, సంక్రాంతి పొంగళ్లు, బోగి మంటలు, కబడీ పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంతా ఏసుదాసు సంప్రదాయ దుస్తులలో హాజరయినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లామల్లి విద్యార్థులు జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఒంగోలు ఎబిఎంలో జరిగిన నెట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు జూనియర్స్ విభా గంలో పల్లామల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర విభాగంలో సాయికుమార్ 9వ తరగతి, బాలికల విభాగంలో సి.హెచ్. నాగదివ్య 9వ తరగతి ఎంపిక అయ్యారు. సీనియర్స్ బాలికల విభాగంలో సి.హెచ్.నాగదివ్య 9వ తరగతి ఎంపిక అయినట్లు వ్యాయమ ఉపాధ్యాయురాలు స్వాతికిరణ్ తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులను పి.ఇ.టి., ప్రదానోపాధ్యాయురాలు సింగమనేని రాంబాబు, ఇన్‌చార్జి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో జరుగు తున్న అభివృద్ధి పనులను శాసన సభ్యుడు కరణం బలరాం పరిశీలించారు. స్థానిక మసీదు సెంటర్‌లో సోమవారం డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతుండగా కరణం బలరాం సంబంధిత అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం గుత్తేదారులకు పలు సూచనలు, సలహాలు అందజేసి పనులు వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు.

## దీక్షా శిబిరంలో స్పృహ కోల్పోయిన అంగన్వాడీ కార్యకర్త



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కందులాపురం సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సీఐటీయు, ఎఐటియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 28 రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. సోమవారం దీక్ష నిర్వహిస్తుండగా చిన్నాదేవి (40) అనే హజరత్ గూడెంకు చెందిన అంగన్వాడీ కార్యకర్త స్పృహ కోల్పోయారు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు 108కు ఫోన్ చేయడంతో చిన్నాదేవిని 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తమ జీతాలు పెంచాలం టూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని శాంతియతంగా దీక్ష చేపడుతుంటే ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా ఆవేదన అర్థం చేసుకోకపోగా మాపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీఓ నెంబర్ 2 పత్రాలను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, ఏఐటియుసి కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నేతలు, అంగన్వాడీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసిడిపో మేనేజర్ కృషికి ప్రజల అభినందనలు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సియస్ పురం పట్టణంలోని బస్టాండ్ మరమ్మతులు చేపట్టి ఆధునీకరించిన కనిగిరి ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ కృషికి మండల ప్రజలు అభినందనలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోకుండా మురికి, బురదమయంగా అపరిష్కృతంగా ఉన్న బస్టాండ్ ఇటీవల నేటిదినపత్రిక సూర్యలో మురికికుంటలా సిఎస్ పురం బస్టాండ్ అనేవార్తకు స్పందించిన ఆర్టీసి డిపోమేనేజర్ అధికారులు పరిశీలించి బస్టాండ్ ఆవరణమంతా గ్రావెల్ వేయించి చదునుగా చేయడం అదేవిధంగా బస్టాండ్ హద్దులవరకు కర్రలు తీగెలు వేయించడంతో ఎన్నో సంవత్సరాలుగా మరమ్మతులు చేయకుండా అపరిష్కృతంగా ఉన్న బస్టాండ్ ఆవరణను ఆధునీకరించి ప్రజల ప్రయాణికుల సమస్యను పరిష్కరించిన కనిగిరి ఆర్టీసి డిపోమేనేజర్ కృషికి మండల ప్రజలు అభినందనలు తెలుపుతూ బస్టాండ్ ఆవరణను సిమెంట్ కాంక్రీట్ వేయించడానికి నిధులు మంజూరుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వతపరిష్కారం చేయాలని పలువురు కోరుతున్నారు.

## పెంచిన పెన్షన్‌లు పంపిణీ



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వెలిగండ్ల సచివాలయం పరిధిలో నూతన పెన్షన్లు రూ.3వేలు స్థానిక సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు సోమవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పిన ప్రకారం రూ.3వేలు పెన్షను అమలు చేశారని సర్పంచి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మీనాక్షి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నూతన లబ్ధిదారులు చిట్టి వెంకట నరసింహులు, అయినకోట తిరుపతమ్మ, ఇండ్ల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నతో మాట్లాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. అంగన్వాడీల కార్యకర్తల తమ న్యాయమైన డిమాండ్ల కొరకు గత 28 రోజుల నుండి టంగుటూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద దీక్షలు కొనసాగిస్తున్నారు. సోమవారం అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్దనుండి ర్యాలీగా బయలుదేరి మండల పరిషత్ కార్యాలయం వద్ద మంత్రి సురేష్‌ని కలసి రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని మంత్రి సురేష్‌కు వినతి పత్రం సమర్పించుటకు వెళుతున్న సమయంలో వైకాపా కార్యాలయం వద్ద పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను నిలిపివేశారు. అనంతరం ఐదుగురు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలతో, సిఐటియు నాయకులతో మంత్రి సురేష్ కలవడానికి అవకాశం ఇవ్వటంతో మంత్రి సురేష్‌ని కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు మంత్రి సురేష్ తో మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు నిధులు పెంచి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం చట్టం అమలుపరిచి గ్రాడ్యుటి ఇచ్చి పదవి విరమణ ప్రయోజనం ఐదు లక్షలు అంగన్వాడీ కార్యకర్తలకు అందజేయాలని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం చర్చలు జరిపి తమకు న్యాయం చేయాలని మంత్రిని వేడుకున్నారు. ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం బెదిరింపులు ఆపాలని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తాను అర్థం చేసుకున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నతో మాట్లాడి సమస్యలను పరిశీలించడానికి తన వంతు కృషి చేస్తానని అంగన్వాడీ కార్యకర్తలకు మంత్రి సురేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.రాము, వి.మోజెస్, యూనియన్ నాయకురాళ్లు బి.శేషమ్మ, పి.క్రాంతి, ఏ.జ్యోతి, ప్రసన్న, సుభాషిణి, బి.జ్యోతి, వై.విజయ, డి.సునీత, ఆషా, టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దాదా అమీన్ పీర్ స్వాముల 48వ గంధ మహోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జాండ్రపేట బివి అండ్ బిఎన్ హైస్కూల్ సమీపంలో గల 'దాదా అమీన్ పీర్ స్వాముల వారి 48వ గంధ మహోత్సవం' కార్యక్రమము సోమవారం ప్రారంభమయింది. ఈ పర్వదినం రోజున కుల మతాలకు అతీతంగా అందరూ అత్యంత భక్తి శ్రద్దలతో దర్గా వద్ద ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాల్గొంటారని అలీఖాన్ తెలిపారు. రాత్రి 9గంటటకు నుండి "బయాన్" అనగా సూఫీ తత్వ విశిష్టతను, సూఫీ గురువుల మహిమలను, వారి జీవిత చరిత్రను ప్రవచనాల రూపంలో ఉపన్యాసం ఉంటుందని, రాత్రి 12గంటలకు శ్రీవారి గంధము, మెరవణి దర్గా నుండి బయలుదేరి ఫకీర్ల జల్సాలతో, బ్యాండు వాయిద్యములతో, రంగు రంగుల విద్యుద్దీపాల అలంకరణలతో, బాణాసంచాలతో అతి వైభవముగా జాండ్రపేట పుర వీధులలో నగరోత్సవము జరిగి మరుసటి రోజు తెల్లవారు ఝామున దర్గాకు చేరుతుందని తెలిపారు. తదనంతరం స్వాముల వారు భక్తులందరికీ ఆశీర్వాదములు ఇచ్చెదరు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు దర్గా తరపున మెడికల్ క్యాంపు నిర్వహించబడునని, భక్తుల కు అన్న వితరణ కూడా దర్గా వారు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## కోనంకిలో పట్టపగలే రెచ్చిపోయిన దొంగలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కోనంకిలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు.సీఐ అక్కేస్వరావు,ఎస్ఐ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాళాలు వేసి ఉన్న ఇంట్లోకి బలవంతంగా జొరబడి బంగారు వస్తువులు, వెండి, 30 వేల నగదు కలిపి మొత్తం 1,90,000 వేలు అపహరణకు గురైనట్లు పోలీసులు వెల్లడించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అక్కేశ్వరరావు పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలోని పొలాలలోపేకాట జూదం ఆడుతున్న 3 వ్యక్తులను పోలీసు సిబ్బంది దాడి నిర్వహించి వారి దగ్గర నుంచి 5020 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పులి శివ నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడిపందెం ఆడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగన్వాడీలపై ఎస్మా చట్టం అప్రజాస్వామ్యం




వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం ఇచ్చిన సమ్మె హక్కును వినియోగించు కుంటూ 28 రోజుల నుండి సమ్మె చేస్తుంటే,వారి సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అత్యవసర సేవల పేరుతో ఎస్మా పరిధిలోకి తీసుకొచ్చి అంగన్వాడీలను బెదిరించడం సరైనది కాదని,రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడి మహిళల సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీలకు జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అయిన తెలంగాణ కన్న ఇస్తాన్న అదనపు వేతనాన్ని పెంచాల ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పీ మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి మీటింగ్ లోను నా అక్క చెల్లెమ్మలు,అమ్మలు అని చిలక పలుకులు పలుకుతూ నేడు ఆ అక్క చెల్లెలు 28 రోజుల నుండి రోడ్డు మీదకు లాగాడన్నారు. జగన్మోహన్ రెడ్డి అడగకుండానే కార్పొరేట్లకు కాంట్రా క్టులు ఇచ్చి నచ్చిన వారికి పదవులను కట్టబెడుతున్నాడు,కానీ అంగన్వాడీ లకు ఇచ్చిన హామీని అమలు చేయ మంటే బెదిరింపులకు పాల్పడుతూ ఉద్యోగం నుండి తొలగి స్తానంటూ సర్క్యులర్లు, జీవోలను చేయడం ప్రభుత్వం యొక్క నియంతృత్వానికి పరాకాష్ట అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇదే వైఖరిని కొనసాగిస్తే అంగన్వాడీలు మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబు తారని హెచ్చరించారు. సమ్మె శిబిరం వద్ద నుండి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసనను తెలియజేశారు.కార్యక్రమంలో వేమూరు మండలం లో ఉన్న అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల జాతీయ సేవాపథక ఉచిత దంత వైద్య శిబిరం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు సోమవారం కోవిలంపాడు సచివాలయం వద్ద ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యశిబిరాన్ని కళాశాలడీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, పంచాయితీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడానికి జాతీయ సేవాపథకం కింద వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అందులో భాగంగా దంత వైద్యశిబిరం నిర్వహిం చడం అభినందనీయమని ప్రజలు విద్యార్థులకు సహకరించి సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ దంతవైద్యులు గ్రామంలోని ప్రజలకు దంత వైద్యపరీక్షలు నిర్వహించి దంతాల సంరక్షణ గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించి పా ల్గొన్న వందమందికి పైగా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమా న్ని కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.ఎస్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ నున్నా త్రిమూర్తులు, సర్పంచ్ షేక్ బుజ్జి, దంత వైద్య నిపుణులు డాక్టర్ పి.మనోజ్ కుమార్, అధ్యాపకులు, గ్రామస్థులుపాల్గొన్నారు.

## కళ్ళు, చెవులు మూసుకుని అంగన్వాడీలు వినూత్న నిరసన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 28 రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసనను తెలియ జేస్తున్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో సోమ వారం అంగన్వాడీలు కళ్ళు, చెవులు మూసుకుని నిరస నను తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డిదారిన జీవో నెంబర్ 2 ను తీసుకొచ్చిందని దానిని వెంటనే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరిం చుకుంటే గద్దె దిం చుతామని హెచ్చరించారు. సమ్మెలో సిఐటియు నాయ కులు ఆదిలక్ష్మి, అంగన్వాడీలు హాజర య్యారు.

## 20 రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె సోమవారంతో 20వ రోజుకు చేరింది. అధ్యక్షులు హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమ్మెకు టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ మద్దుతు తెలిపారు. ఈ నిరసనలో భాగంగా ర్యాలీగా ఆర్డీవో ఆఫీస్‌కి వెళ్లి ఆర్డిఓని వినతి అందజేశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మీ న్యాయమైన డిమాండ్లను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, ఎస్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం మద్దతు తెలియజేశారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ ఆవిష్కరణ

మార్టూరు, మేజర్‌న్యూస్: డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మార్టూరు గ్రామ పంచాయితీలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, సుందర్ రావు, మార్టూరు గ్రామ సర్పంచ్ భూక్యా సుమితాబాయి రాజా నాయక్, మార్టూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్, పంచాయితీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల వక్ఫు బోర్డు సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి, గర్నెపూడి రవిచంద్, డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు కొనియాడారు. ఈ మేరకు బ్యానర్ పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై డిఎస్పి విద్య శ్రీ దాడులు

పిట్టలవానిపాలెం ,మేజర్ న్యూస్:గ్రామాల్లో అక్రమంగా కొందరు గొలుసుగట్టుగాబెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి వీరి ఆదాయంమూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా మారింది.వీరు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూఅక్రమ గొలుసు కట్టు బెల్టు షాపులపైట్రైనీ డిఎస్పి విద్య శ్రీ రెండు రోజుల నుండి గ్రామాల్లో జల్లుడు వేశారు పక్క సమాచారంతో స్పెషల్ డ్రైవ్ చేస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల పరిధిలోని అల్లూరు సంగుపాలేం, భవనవారి పాలెంగ్రా మపంచాయతీ పరిధిలోని కొత్త రెడ్డిపాలెం లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు మేక శ్రీను ఎర్రగడ్డ తుమ్మరాజు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 91 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ డిఎస్పి విద్య శ్రీతెలిపారు. ట్రైనీ డిఎస్పి విద్య శ్రీ పిట్టలవానిపాలెం మండలంలో బెల్ట్ షాపులపై పెద్ద మొత్తంలో 91 మద్యం బాటిల్స్ ను పట్టుకోవడంతోమండల ప్రజలు మహిళలు ప్రత్యేక నీరాజనాలు తెలుపుతున్నారు.ఆమె వెంట చందోలు ఎస్సై రాజశేఖర్ మరియు సిబ్బంది ఉన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు సోమవారం ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండగ అన్నారు.రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత ఎంతో ఆనందంతో జరుపుకునే పండగ సంక్రాంతి పండుగ అని విద్యార్థులకు వివరించారు. అటువంటి రైతు కష్టాలను గుర్తించి వారికి తగిన విధంగా గౌరవం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన రంగవల్లుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య పాఠశాలల ఏ.జి.



యమ్ ఎన్.అంజయ్య, ఆర్ఐ జి.అప్పాజీ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె .శ్రీనివాసరావు, ఏ.ఓ. ఈ.శేషగిరి రావు, పాఠశాల డీన్ వై.సీతయ్య, ఇంచార్జిలు బి.గీత , ఎస్.సునీత, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బాలికల పాఠశాల్లో సంక్రాంతి సంబరాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల్లో సంక్రాంతి ముందస్తు వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. మంగళవారం నుండి పాఠశాలకు సంక్రాంతి సెలవలు ఇస్తుండటంతో సోమవారం పాఠశాల విద్యార్థినీలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరువుకున్నారు. పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసి, దాని చుట్టు సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి వేడుకలు జరువుకున్నారు. ముందు రోజు సంక్రాంతి ముగ్గుల పోటీలు వేసి విజేతలకు బహుమతులను అందించారు. భోగి మంటల చుట్టు విద్యార్థులు తిరుగుతు కోలాట బజనలు వేస్తు నృత్యాలు చేశారు. అలాగే గాలిపటాలు ఎగుర వేసి విద్యార్థులు తమ ప్రావీణ్యతను చూపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయునులు కూడా కోలాటాలు ఆడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి ఈ వేడుకలను ప్రారంభించగా ప్రముఖ



బంగారు వ్యాపారి మహేష్, రాజ్యలక్ష్మి మెడికల్స్ అధినేత వాగిచర్ల వెంకటేశ్వర్లు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి షేక్ దిల్షాద్ బేగం, ఉపాధ్యాయులు వరశు సత్యగోపాల్, టి.రమణారెడ్డి, కొండ్రెడ్డి భాస్కర్ నారాయణ, రంగారెడ్డి, పాశం సుశీల, అనురాధ, బట్టు శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

## టెస్ట్ పేపర్ మెటీరియల్ పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ వారిచే తయారు చేసిన టెస్ట్ పేపర్స్ మెటీరియల్‌ను హనుమంతునిపాడు జడ్పిటిసి దద్దాల నారాయణ సహకారంతో 10వ తరగతి విద్యార్థులందరికీ జిల్లా బిటిఏ అధ్యక్షులుదద్దాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి సురేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో స్కూల్ విద్యార్థులతో ముగ్గుల పోటీలు, భోగి మంటలు, ఆట పాటలు నిర్వహించి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి, మన సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాం జనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జయ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# వలపర్ల నేతాజీ విద్యాసంస్థలో సంక్రాంతి సంబరాలు

మార్టూరు, మేజర్‌న్యూస్: నేతాజీ విద్యాసంస్థ స్కూలులో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సరస్వతి దేవి, లక్ష్మీదేవి, గోదాదేవి, శ్రీకృష్ణుడు వంటి వేషాధారణ ధరించి తల్లిదండ్రులతో కలసి పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ వాతావరణం కనిపించేటట్లు ఏర్పాటు చేశారు. వేషధారణలతో సంక్రాంతి సంబంధించిన పాటలకు నృత్యాలు చేశారు. చివరిగా పాఠశాల ప్రధానో ఉపాధ ్యాయుడు సయ్యద్ కరీముల్లా సంక్రాంతి విశిష్టతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగవంతం చేయాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, వాటిని నిరం తరం పర్యవేక్షించాలని డి.ఎస్.పి.టి. మురళీకృష్ణ పోలీ స్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం రేపల్లె పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసినారు. ముందుగా సిబ్బంది వద్ద నుండి గౌరవ వం దనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను, ఎస్.హెచ్.ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించారు. డి.ఎస్.పి టి.మురళీకృష్ణ పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకం గా సమావేశమై సిబ్బంది శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చేస్తున్న విధులు గురించి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, రౌడీలు సస్పెక్ట్ లు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు, వారి కదలికలు గురించిన వివరా లను, స్థల వివాదాలు, కుటుంబ తగాదాలు, వర్గ విభే దాలు గురించిన సమాచారాన్ని, గతంలో ఎటు వంటి నేరాలు జరిగినాయి, అందులో ముద్దాయిలు ఎవరు బాధితులు ఎవరు వారి ప్రస్తుత జీవన విధానం వంటి విషయాల గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. కుటుంబ తగాదాలు ఆస్తి వివాదాలు చూడడానికి చిన్న సమస్యలుగా అనిపిస్తాయని, కానీ వాటి వలనే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని గుర్తించాలన్నారు. వాటిని తొలిదశలోనే గుర్తించి తగిన ముందస్తు చర్యలు తీసుకుంటే నేరాలను నియంత్రించవచ్చునన్నారు. మహిళలపై, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒంటరి మహిళల నివాసాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. సైబర్ నేరాల గురించి, సీసీ కెమెరాల అవశ్యకతను గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్వతహాగా వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది వారి దత్తతు వార్డులను సందర్శిస్తూ వుండాలిఅన్నారు. అప్పుడే ప్రజలు వారి సమస్యలను, గ్రామంలో జరిగే ఇతర సమాచారాన్ని స్వేచ్ఛగా పంచుకోగలరనున్నారు. తద్వారా నేరాలను కట్టడి చెయ్యడానికి ఆస్కారం వుంటున్నదన్నారు. విచారణ దశలో ఉన్న కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, వృత్తి నైపుణ్యాన్ని జోడించి వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. త్వరిత గతిన విచారణ ముగించి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ఛార్జ్ షీట్ దాఖలు చేసిన కేసులలో త్వరగా సీసీ/పిఆర్సి/ఎస్.సి నెంబర్లు పొందు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.నేరాలను కట్టడి చెయ్యడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని డి.ఎస్.పి తెలిపారు. రేపల్లె పట్టణంలో ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని, వాటిని నిరంతరం పర్యవేక్షిం చాలన్నారు. అదేవిధంగా ప్రజలకు సీసీ కెమెరాల గురించి ఆవశ్యకత కలిగించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్ లను డి.ఎస్.పి పరిశీలించారు. ప్రతి కేసు ఫైల్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ఆ కేసులో దర్యాప్తు ఎలా నిర్వహించారు, కేసు యెక్క పురోగతిని సి.సి.టి.ఎన్. ఎస్ లో అప్లోడ్ చేసిన విధానాన్ని డి.ఎస్.పి టి స్వయంగా పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగవంతం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా రేపల్లె పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరానికి గాను 350 కేసులు నమోదయాయని వాటిలో 89 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. 89 కేసులు కూడా త్వరితగతిన పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిబ్బందికి పలు సూచనలు చేశామని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాల గురించి, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి, ఎస్.హెచ్.ఓ, సిబ్బంది, పోలీసుల పనితీరును గురించి సమీక్షించామన్నారు. స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రదేశాల గురించి, ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షిస్తున్నామన్నారు. కేసుల విచారణ ఏ విధంగా సాగుతుంది, విచారణ వేగవం తంగా జరగడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్షించి ఎస్.హెచ్.ఓ కి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. మహిళల పై, మైనర్ బాలిక పై ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపట్ల చట్టపరమైన కఠిన చర్య లు తీసుకుంటున్నామన్నారు. సాంకేతిక పరి జ్ఞానా న్ని ఉపయోగించి మరింత పారదర్శకంగా గస్తీ నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సిఐ నజీర్ బేగ్ ఎస్సై హరిబాబు ఎస్సై నవీన్ కుమార్ పాల్గొన్నారు.